KANCHARLA
మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ
గుంటూరు | బాపట్ల | ప్రకాశం
శుక్రవారం 29 మే 2026
పేజీలు 16



# 2029 ఎన్నికలకు సిద్ధం కావాలి...

ప్రతి ఎన్నికల్లోనూ గెలవాలి... మళ్లీ మళ్లీ ఎన్డీఏ రావాలి

- తెలుగుదేశంపార్టీ క్యాడర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- విధ్వంసం సృష్టించేందుకు గొడ్డలి పార్టీకి ఏడు విభాగాలు
- డబ్బు పోతే సంపాదించుకోగలం... క్యారెక్టర్ పోతే కోలుకోలేం..!
- వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకెళ్తాం... బడుగులకు అండగా ఉంటాం
- సిగ్గు లేకుండా మెగా డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు
- మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు





# 2029 ఎన్నికలకు సిద్ధం కావాలి...

2029 ఎన్నికలు పార్టీ క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి కార్యవర్గం వరకూ ప్రతీ ఒక్కరూ కష్టించి పని చేయాలి..ఇకపై రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా వాటిని టీడీపీ కైవసం చేసుకోవాలి.. అడ్డదారిలో ఎన్నికలకు వెళ్లొద్దు.. చట్టబద్ధమైన...న్యాయబద్ధమైన ఎన్నికలే మనకు ముద్దు. పార్టీలోని ఏ ఒక్క కార్యకర్త.. నాయకుడు.. నేతలు తప్పుచేసినా ఆ మరక యావత్ తెలుగుదేశంపార్టీకి అంటుకుంటుంది.. జాగ్రత్త పడండి.. వర్చువల్‌గా 2026 మహానాడును ఎంతో ఘనంగా నిర్వహించుకున్నా... ప్రపంచ వ్యాప్తంగా 24.5 లక్షల మంది ఈ మహా యజ్ఞంలో పాల్గొన్నారు. మనం చేసే ప్రతీ పనీ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోని వైసీపీకి వెక్కిరింపులగా కనిపిస్తోంది. మన పని విధానమనే మన పరిపాలనకు గీటురాయి. రాష్ట్రంలో 2019-24 మధ్యకాలంలో రాక్షస పాలన సాగింది. భయంకరమైన విధ్వంసకరమైన పాలన నుండి మీ అందరి పట్టుదల.. కృషి.. విశేషమైన పనితీరుతో 2024లో అధికారంలోకి రావడం మనందరి అదృష్టం. ఇదే పనితీరు.. ఉత్సాహం.. ఆలోచనా విధానం.. ఆధునిక టెక్నాలజీని వాడుకుంటూ.. మనం 2029 ఎన్నికలో రికార్డు స్థాయిలో విజయం సాధిండమే లక్ష్యంగా పని చేద్ధామని తీర్మానించుకుందామని పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మీ అందరికి పిలుపునిస్తున్నాను... మీ చంద్రబాబు నాయుడు.





**అమరావతి, మే 28 (మనసులో-మాట ప్రత్యేక ప్రతినిధి) :**

జై కార్యకర్త... జైజై కార్యకర్త అంటూ మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నినదించారు. రెండు రోజుల మహానాడు ఆసాంతం కార్యకర్తే అధినేత అనే అంశాన్ని అడుగు అడుగునా ప్రతిబింబించేలా నడిచింది. మహానాడు రెండు రోజుల కార్యక్రమంలో జరిగిన ప్రసంగాల్లోనూ ఇదే ప్రతిఫలించింది. కార్యకర్తను మరిచిపోవద్దు అంటూ స్వయంగా చంద్రబాబు నేతలకు దిశా నిర్దేశం చేశారు. కేడర్.. కేడర్.. కేడర్.. ఇదే తారక మంత్రం కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం రెండో రోజు మహానాడు సందర్భంగా సీఎం చంద్రబాబు ముగింపు ఉపన్యాసంలో వివిధ కీలకాంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ...” వర్చువల్ మహానాడు విజయవంతమైంది. అదరగొట్టింది. అత్యద్భుతంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు, నేతలు హాజరయ్యారు. ఈ రెండు రోజుల మహానాడులో ఏకంగా 24.5 లక్షల మంది హాజరు కావటం ఓ రికార్డు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకి మాత్రమే సాధ్యం. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరిస్తూ ఈ మహానాడులో వారికి భాగస్వామ్యం కల్పించాం. ఆకాశమే హద్దుగా పార్టీలో కార్యకర్తలు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాం. నేతలు, కార్యకర్తలను చూసి నేను కూడా పోటీ పడే పరిస్థితి వచ్చింది. శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ పాదాభివందనం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్ల మేర ఖర్చు చేశాం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తున్నాను. టీడీపీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. కార్యకర్తల బిడ్డలకు విద్య, సాధికారత, నైపుణ్యం లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాం, బూత్ కమిటీలు, యూనిట్లు, క్లస్టర్ల వరకూ అందరికీ న్యాయం చేస్తున్నాం. ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను. ప్రజల కోసం, పని చేసే కార్యకర్తల కోసం నేతలు కూడా పనిచేయాలి. పార్టీ కోసం, జెండా కోసం నేతలు, కార్యకర్తలు తమ ఆస్తులు అమ్ముకున్నారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణం వదిలిన కార్యకర్తలే నాకు శిరోధార్యం.”అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**రాష్ట్రం మీద గొడ్డలి వేటు పడకూడదు :**

“రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నేరాలు ఘోరాలు చేస్తోంది. రాజకీయాల్లో ఇలాంటి వాటిని నేను ఎప్పుడూ ఊహించలేదు. బాబాయిని హత్య చేసి నాచేతికే మరక అంటించే ప్రయత్నం చేశారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయింది.. ప్రతిపక్ష హోదా పోయింది.. అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్ర, కుతంత్రాలు మాత్రం మానటం లేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు ఇతర వర్గాలు విభాగాలుగా ఉంటాయి. కానీ గొడ్డలి పార్టీకి గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల కోసం పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ కూడా మరో విభాగంగా గొడ్డలి పార్టీకి ఉంది. ఇలా ఏడు విభాగాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని విధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతోంది. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు అర్థమయ్యే చెప్పడాన్ను ఎంత బాధ్యతగా తీసుకుంటారో... గొడ్డలి పార్టీ కుట్రలను ఎండగట్టే విషయంలోనూ అంతే బాధ్యత తీసుకోవాలి. గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలకు వివరించాలి... వాళ్లు చేసే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇవన్నీ చేయాలంటే పబ్లిక్‌తో కనెక్టివిటీ అనేది ముఖ్యం. వాళ్ల తప్పులను ఎండగడుతున్న సందర్భంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. ఏ స్థాయి వాళ్లకైనా క్యారెక్టర్ ముఖ్యం. మరక అంటకూడదు. ఎవరూ వేలెత్తి తప్పు పట్టని విధంగా నేతలు, కార్యకర్తలు పని చేయాలి. ప్రజా జీవితంలో ఉండే వాళ్లకు ఓపిక అవసరం. స్థానిక ఎన్నికల్లో మనం అంతా కలిసి సత్తా చాటాలి. ప్రతి ఎన్నికల్లో గెలవాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు, నేతలు, కార్యకర్తలతో సమన్వయంతో పాటు సఖ్యతతో మెలగాలి. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అనేదే నినాదమే మనది కావాలి.”అని టీడీపీ అధినేత పిలుపు ఇచ్చారు.

గత పాలకులు ప్రజావేదికను కూల్చారు, పెట్టుబడులను తరిమేసి విధ్వంసం సృష్టించారు. వారు సృష్టించిన విధ్వంసంతో రాష్ట్రానికి పెట్టుబడిదారులు రావాలంటే భయపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి విశ్వాసం కల్పించాం. అమరావతిని, పోలవరం ప్రాజెక్టు, స్టీల్ ప్లాంట్‌లను తిరిగి నిలబెట్టేందుకు కేంద్రం సహకారం అందించింది. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. ఇదేమీ సులువుగా అయిపోలేదు. గత పాలకులు చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పు కారణంగా ఏపీ దివాలా తీసే పరిస్థితికి చేరుకుంది. వాటన్నింటినీ రీషెడ్యూలు చేసి అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రూ.12 వేల కోట్లతో మళ్లీ కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. కుప్పకూలిన వ్యవస్థలన్నింటినీ సరిదిద్దాం. కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు, కలెక్టర్ల సదస్సులు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం వచ్చాయి. సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ ఇలా అన్నిటికీ తేదీలు నిర్దేశించి ఒప్పందాలు చేసుకుంటున్నాం. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టు ఏపీకి వచ్చిందంటే రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎలా ఉందన్నది తెలుస్తోంది.”అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్ సాధ్యం**

“మహిళా మహానాడు ఇది. వారికి అంకితం చేస్తూ దీనిని నిర్వహించుకున్నాం. దేశంలోనే మొదటిసారి మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే పార్టీగా టీడీపీ నిలిచింది. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్తు కోసమే. గతంలో ఐటీ ఇప్పుడు ఏఐ, క్వాంటం అల్గారిథమ్స్ లాంటి అంశాలను యువత కోసమే తెచ్చాం. మహిళల కోసం, యువత కోసం, బీసీ వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోంది. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు పార్టీ రుణపడి ఉంటుంది. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నాం. రాష్ట్రంలో టెక్నాలజీతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసరమే. ప్రశాంతతకూ, మానసిక ఆనందానికి కేంద్రాలుగా ఆధ్యాత్మిక ప్రదేశాలను తీర్చిదిద్దుతాం. టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపింది. ఎన్డీఏ ప్రభుత్వం చేసిన పనుల్ని క్యాడర్ ప్రజల ఇళ్లకు వెళ్లి వివరించాలి. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలి. అర్హులకు పథకాలు అందేలా చూడాలి. అధికారులతో కలిసి నియోజకవర్గాల్లో పర్యటించాలి. మహానాడును గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ అభినందనలు, ధన్యవాదాలు.”అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు.



మనసులో మాట
KANCHARLA

# వర్చువల్ మహానాడులో టీడీపీ బలోపేతానికి మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ పిలుపు

**కొల్లూరు మే 28 (మనసులో మాట):**



కొల్లూరు మండలం ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ లో ఆహ్లాదకర వాతావరణంలో క్లస్టర్-07 పరిధిలో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ మైనేని మురళీకృష్ణ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ విశిష్టతను, ఎన్టీ రామారావు తెలుగు ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. తెలుగు దేశం పార్టీ కోట్లాది మంది ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న పార్టీ అని పేర్కొన్న మైనేని మురళీకృష్ణ.కోటి సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీగా టీడీపీ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని, రాష్ట్రానికి భారీ పారిశ్రామిక పెట్టుబడులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేయగల విజనరీ నాయకత్వం చంద్రబాబు నాయుడు దేనని, అలాంటి నాయకత్వం రాష్ట్రానికి దక్కడం ప్రజల అదృష్టమని అన్నారు. అలాగే యువనేత, విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న మంత్రి నారా లోకేష్ కృషిని, నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చేస్తున్న కృషిని కూడా ప్రశంసిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు.

## ప్రకృతి వైపరీత్యం వల్లే సోలార్ పలకలు ఊడిపడ్డాయి

- **విద్యుత్ శాఖ డీఈఈ అశోక్ కుమార్**

**చిలకలూరిపేట రూరల్ మే 28 మనసులో మాట**

మండల పరిధిలోని దండమూడి గ్రామంలో ఇటీవల సంభవించిన సోలార్ పలకల ప్రమాదంపై విద్యుత్ శాఖ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వివరణ ఇచ్చారు. ప్రధాన మంత్రి సూర్యగర్ యోజన పథకం కింద గ్రామంలోని సుమారు 80 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై సోలార్ పలకలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అయితే, ఈ నెల 26వ తేదీ రాత్రి వీచిన విపరీతమైన ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగానే ఒక ఇంటిపై ఉన్న సోలార్ పలకలు, వాటి కాంక్రీట్ దిమ్మెలు ఊడిపక్క ఇంటి ఆవరణలో పడ్డాయని స్పష్టం చేశారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట రూరల్ మే 28 మనసులో మాట**

చిలకలూరిపేట మండలంలోని కోమిటినేనివారి పాలెంలో సిస్టర్ జ్యోతి, సిస్టర్ లవీనా ఆధ్వర్యంలో నడపబడుతున్న వికాస్ ఇండియా కేర్ హోం నందు ఈరోజు వృద్ధులకు, వికలాంగులకు బిరుదు నాగరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు అన్నదానం మరియు కాస్మోటిక్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త మరియు న్యాయవాది మాదాసు భాను ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ బిరుదు నాగరత్నమ్మ వర్ధంతిని వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో నిర్వహించటం అభినందనీయమని అన్నారు, వృద్ధులకు వికలాంగులకు సేవ చేస్తున్న వికాస్ ఇండియా కేర్ హోం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జోజి బాబు, బిరుదు ఇశ్రాయేలు, బీరది ఇరుమియా, బంగారుపాలెం ఎం ఈ ఓ పులి నాగేశ్వరావు, బిరుదు నాగేశ్వరావు పోలీస్ కానిస్టేబుల్, బిరుదు ధ్యాన్చంద్, కడియం లావణ్య మనవలు, మనవరాండ్రు తదితరులు పాల్గొన్నారు.














# పక్షపాత ధోరణి అవలంబిస్తున్న రేపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్

**రేపల్లె మే 28మనసులోమాట**

రేపల్లె ఆర్టీసీలో కార్మికులు పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్న డీఎంగారి వైఖరికి నిరసనగా కె ఎం పి ఎల్ కౌన్సిలింగ్ పేరుతో వేధింపులు,అక్రమ ఓడీలు,వెహికిల్ కండిషన్ లేకపోయినా అక్రమ జరిమానాలు,అక్రమ ఛార్జిషీట్ లు నిరసిస్తే గ్యారేజ్ గేట్ వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా* గ్యారేజ్ ముందు కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియుఅనుబంధం) సంఘంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసి గ్యారేజ్ ముందు నిరసన




తెలిపారు,ఈ నిరసనలో SWF జిల్లా అధ్యక్షులు ఏ.సత్యనారాయణ,డిపో గౌరవ అధ్యక్షులు సీహెచ్. మణిలాల్ డిపో అధ్యక్షులు ఎస్.సురేష్,ఎన్ వి.సాగర్ లు మాట్లాడుతూ డిపోలో కార్మికులు సమస్యలు పట్ల,డ్యూటీలో భాగంగా డిపోలో వస్తున్న సమస్యలు విని పరిష్కారం చేయవలసిన డీఎం మొండిగా వ్యవహరించటం వల్ల కార్మికులు ఆందోళన బాట పట్టవలసిన పరిస్థితి ఏర్పడింది,ఇప్పటికైనా డిఎం గారు కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు ,స్త్రీ శక్తి వల్ల ప్రయాణికుల యద్దడి, బస్సుల పూర్తి స్థాయి కండిషన్ లో లేకపోవటం,రోడ్లు గుంతలు సమస్యలు వల్ల టైర్ పంచరవటం ,గ్లాస్ లు పగిలిపోవడం,ఇతర రిపేర్ లు కి కండక్టర్లు, డ్రైవర్లనే బాధ్యులుగా చేసి జరిమానాలు విధించడం సమంజసం కాదు,డిపోలో వస్తున్న స్థానిక సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దశల వారి పోరాటం కొనసాగిస్తామని అన్నారు,ఈ నిరసన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రేపల్లె డిపో కమిటీ సభ్యులు నాంచారయ్య, కారంకి.శ్రీను,ఆర్ యస్ రావు,శ్యామ్ బాబు,జియస్ ప్రసాద్,గాంధీ, సుబ్బారావు, శ్రీనాథ్,బసవరాజ, సముద్రాలు,సతీష్,రత్తయ్య, చంద్రబాబు,యంవి.రావు, తదితరులు పాల్గొన్నారు...



# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**చీరాల రూరల్ మే 28: (మనసులో మాట)**

చీరాల మండలం పిట్టువారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా మహానాడు కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ నక్కల శ్రీనివాసరావు అధ్యక్షన నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బూత్ కన్వీనర్లు, వందలాదిగా టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు బుర్ల వెంకట్రావు, నక్కల పందు, బుర్ల రాంబాబు, నాగరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా చీరాల ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాల మేరకు చీరాలలో ప్రతి క్లస్టర్ కు మహానాడు కార్యక్రమం ఏర్పాటు చేశామని. వందలాదిగా అభిమానులు కార్యకర్తలు తరలి వచ్చారని వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తదుపరి ఎన్టీఆర్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి జోహార్ అన్న ఎన్టీఆర్ అనే నినాదాలు చేశారు. అనంతరం సీనియర్ టిడిపి కార్యకర్తలకు నాయకులకు శాలువాతో సత్కరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు

**పెదకాకాని, మే 28. మనసులో మాట:**

మండల కేంద్రమైన పెదకాకాని మెయిన్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హాజరైనారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నమ్మిన వ్యక్తి, విశ్వవిఖ్యాత నాటసార్వభౌముడు, యుగపురు




షుడు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి,, మహానాయకులు, మన తెలుగు జాతి ముద్దుబిడ్డ, ఆంధ్ర ఆరాధ్య దైవం, ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. ఎన్టీఆర్ అంటేనే రైతుల ఆత్మగౌరవానికి నిదర్శనం అని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు, లోకేష్ ఆధ్వర్యంలో బలంగా ముందుకి వెళ్తుందని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో రైతులకు సంబంధించిన ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, దర్శి భాస్కర రావు, తాళ్ళ శ్రీనివాసరావు,డాక్టర్ శివాజీ, శివాలయ చైర్మన్ పూర్ణ చంద్రరావు, గ్రామపట్ట అధ్యక్షులు మల్లికార్జున్ రావు, ప్రధాన కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ రావు, దర్శి వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకులు అజీత్, సీనియర్ నాయకులు కాజ అంకమ్మరావు, పెంద్యాల సురేష్, మహిళా నాయకురాలు రుక్మిణి, పెంద్యాల మాధవి, రాధాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగ సందర్భంగా మజ్జిగ పంపిణీ

**తాడికొండ,మే 28(మనసులో మాట)**

ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పర్వదినం, తెలుగుజాతి ముద్దుబిడ్డ ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం ఒకేరోజు కావడం సంతోషదాయకం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు అన్నారు.ఆయన నియోజక వర్గ కేంద్రమైన తాడికొండలో గురువారం కూటమి శ్రేణులు ముస్లిం సోదరులతో కలిసి బక్రీద్ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దనేకుల హరిబాబు, గండికోట నరసింహారావు,షేక్ రఫీ,షేక్ బిలాల్, మక్బూల్, కొలికపూడి రమేష్,కొణతాల ఏసుబాబు,చింతల భాస్కరరావు,ఎమ్మెల అనిల్,బోయపాటి సురేష్ రెడ్డి,ఇదా మోహన్ రెడ్డి,తాయి బుజ్జి,నీరుకొండ పెద్దబ్బాయి,త్రిపురనేని అప్పారావు,ధనేకుల నాగేశ్వరరావు,జొన్నలగడ్డ సదా,పెద్ది తిరుపతిరావు,అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ భరోసా...

- **రూ. 5 లక్షల బీమా చెక్కులు అందజేసిన జీవీ ఆంజనేయులు**

**వినుకొండ,మే28,(మనసులో మాట)**

నూజెండ్ల మండలం మూర్తిజాపురం గ్రామానికి చెందిన కొండమ్మ వజ్రగిరి, వినుకొండ మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన జిల్లా తిరుపాల్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఇలాంటి కష్టసమయాల్లో వారిని ఆదుకోవడమే కాకుండా భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్న నందమూరి తారక రామారావు గారి ఆశయ సాధన దిశగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే పార్టీ ఆశయం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ధీమా కల్పించేలా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, నిరంతరం వారి భద్రత గురించి ఆలోచించే ఘనత పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కే దక్కుతుందని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ జన్మదినోత్సవ వేళ పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తలను స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జివి. మక్కెన

**వినుకొండ,మే 28,(మనసులో మాట)**

తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండలోని గంగినేని కళ్యాణ మండపంలో జరుగుతున్న క్లస్టర్ మహానాడు రెండవ రోజు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండప ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ లబ్ధప్రతిష్ఠులని, ఆయన పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఆదర్శనీయమని కొనియాడారు. సమాజమే దేవాలయంప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, నేడు నవశకాన్ని లిఖిస్తోందని పేర్కొన్నారు. ఆ మహానాయకుడి ఆశయాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.మహానాడు రెండవ రోజు సంబరాలు వినుకొండలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. నియోజకవర్గ నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో క్లస్టర్ల మహానాడుకి తరలివచ్చారు. వేడుకల ప్రాంగణాన్ని సందర్శించిన జీవీ ఆంజనేయులు, అక్కడికి చేరుకున్న కార్యకర్తలతో కరచాలనం చేస్తూ, వారిని పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తల కలయికతో మహానాడు సభ ప్రాంగణం అంతా జై తెలుగు దేశం నినాదాలతో హోరెత్తింది. కార్యకర్తల్లో సరికొత్త జోష్ నింపుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ మహానాడు వేడుకలు విజయవంతమయ్యాయి.

# కార్యకర్తల అంకితభావం భేష్...



- చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందనలు
- వినుకొండ లో మహానాడు వేదికల వద్దకు స్కూటర్ పై వెళ్తున్న జివి.మక్కెన

**వినుకొండ,మే28,(మనసులో మాట)**

ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం నెల్లూరులో నిర్వహించాల్సిన మహానాడును 'హైబ్రిడ్ మహానాడు'గా మార్చి, డిజిటల్ పద్ధతిలో క్లస్టర్ స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించింది. వినుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 13 క్లస్టర్లలో మహానాడు వేడుకలు తొలిరోజు విజయవంతంగా నిర్వహించగా, రెండో రోజు వేడుకల్లో భాగంగా నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని నూజెండ్ల, అయినవోలు, ముప్పాళ్ల, ఈపూరు క్లస్టర్లలో జరిగిన మహానాడు కార్యక్రమాలను ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, శివయ్య స్తూపం సెంటర్ లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహాలకు జీవి ఆంజనేయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్న నందమూరి తారక రామారావు సేవలను పార్టీ స్థాపన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలను ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు కార్యకర్తలకు గుర్తు చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి, అభినందించారు. ఈ మహానాడు వేదికలుగా క్లస్టర్ల లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక నాయకత్వంతో జీవి ఆంజనేయులు విస్తృతంగా చర్చించారు. పార్టీ జాతీయ నాయకత్వం పిలుపుమేరకు తొలిసారి హైబ్రిడ్ విధానంలో చేపట్టినప్పటికీ, క్లస్టర్ ఇంచార్జీలు, నాయకులు బాధ్యతగా తీసుకుని రెండు రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని, కార్యకర్తల అంకితభావానికి ఈ మహానాడే నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఆయా క్లస్టర్ ఇంచార్జులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం..

**వినుకొండ, మే28,(మనసులో మాట)**




ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు, పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ మరియు డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి సూచనలతో, మున్సిపల్ కమిషనర్ కోడూరు శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం లో భాగంగా వినుకొండ పట్టణంలోని చెత్త కుప్పలను,ఎల్లో స్పాట్లను క్లియర్ చేయడం మరియు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక ఏనుగుపాలెం రోడ్డు మూల మలుపు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్తను పూర్తిగా తొలగించి, యెల్లో స్పాట్ గా మారుతున్న ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అంతేకాకుండా, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ కంచె లేకపోవడాన్ని గమనించి, స్థానిక ప్రజల భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే "ట్రీ గార్డ్స్" తో సురక్షితమైన కంచెను ఏర్పాటు చేయించి ఖాళీ స్థలంలో మొక్కలు నాటి, సుందరీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కొల్లూరు మే 28 (మనసులో మాట):**




కొల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించనున్న పి జి ఆర్ ఎస్ ను వేమూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కొల్లూరు ఎంపీడీఓ స్పందన కోరారు. గురువారం కొల్లూరు లో ఎంపీడీఓ స్పందన మాట్లాడుతూ మే29 శుక్రవారం వేమురు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కొల్లూరు విచ్చేసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారన్నారు. నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పై ఎమ్మెల్యే కు, కలెక్టర్ కు అర్జీలను అందజేయాలని ఎంపీడీవో అన్నారు.



# ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా పయనిస్తున్నాం

**గుంటూరు మే 28 (మనసులో మాట)**

గురువారం పశ్చిమక్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ గావించారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రెండో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అయిన అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి విగ్రహావిష్కరణ మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వయంగా తినిపిస్తూ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి కేవలం రాజకీయ సభ మాత్రమే కాకుండా తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలే తెలుగుదేశం పార్టీకిమార్గదర్శకమని, పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ అధినేత మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చిందని, ఈసారి మహానాడు "స్త్రీశక్తి" థీమ్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తున్నామని, మహానాడు సందర్భంగా పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పనిచేసి గ్రామస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



# కోటప్పనగర్ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మక్కెన

**వినుకొండ,మే 28,(మనసులో మాట)**

వినుకొండ మాజీ శాసనసభ్యులు జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికర్జారావు స్వగ్రామమైన కోటప్పనగర్ నందు మహానాడు సందర్భంగా కీ.శే నందమూరి తారక రామారావు "జయంతి" వేడుకలను పురస్కరించుకుని, వినుకొండ మండల టీడీపీ అధ్యక్షులు కర్నాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ *"జండా ఆవిష్కరణ" ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు, క్లస్టర్ ఇంచార్జి మక్కెన కొండలు, యూనిట్ ఇంచార్జి మాదాల కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మక్కెన హనుమంతరావు, నాగిరెడ్డి వెంకటరెడ్డి.మాజీ సర్పంచ్ లు నాగిరెడ్డి రామిరెడ్డి, ఆచంట నాగేశ్వరావు టీడీపీ నాయకులు హాజరైయ్యారు.

# ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు మరమ్మత్తులను నిలుపుదల చేసిన అధికారులు

**ఇంద్రకీలాద్రి,మే 28 (మనసులో మాట )**

ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పునరుద్ధరణ (మరామత్తు) పనుల షెడ్యూల్‌లో మార్పు - వాతావరణ పరిస్థితి రీత్యా పనులు కొనసాగించలేమని R&B శాఖ లేఖ ద్వారా ఆలయ అధికారులకు తెలియపరిచింది.

ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ఘాట్ రోడ్డు టోల్ గేట్ నుండి కొండపైకి ఘాట్ రోడ్డు పునరుద్ధరణ పనులను దేవాదాయ శాఖ మరియు ఆర్ అండ్ బీ (R&B) విభాగం సంయుక్తంగా మే 26, 2026 నుండి ప్రారంభించిన సంగతి భక్తులందరికీ విదితమే. ఈ పనులను జూన్ 12, 2026 నాటికి పూర్తి చేయాలని ప్రాథమికంగా లక్ష్యంగా పెట్టుకోగా,

అయితే, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ పనుల షెడ్యూల్‌లో తాత్కాలిక మార్పులు



చేస్తున్నట్లు ఆర్ అండ్ బీ (R&B) సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈరోజు దేవస్థానం అధికారులకు లేఖ ద్వారా తెలియజేసారు.విజయవాడ నగరంలో ప్రస్తుతం ఎండ తీవ్రత, వడగాల్పులు సాధారణం కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల క్షేత్రస్థాయిలో కార్మికులు పనులు చేయడం అత్యంత కష్టతరంగా మారిందని, ఇంతటి తీవ్రమైన వేడి వాతావరణంలో రోడ్డు రిపేర్ పనులు (బిటుమిన్/ కెమికల్ మిక్సింగ్) చేపట్టడం సాంకేతికపరంగా సరైనది కాదని ,ఈ ఎండల వల్ల రోడ్డుపై మరిన్ని పగుళ్లు వచ్చే ప్రమాదం ఉందని భావిస్తూ తాత్కాలికంగా రోడ్ రిపేర్ పనులు నిలిపి వేస్తున్నట్లుఆర్ అండ్ బీ (R&B) సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లేక ద్వారా తెలియపరిచారు.వాతావరణం సాధారణ స్థితికి వచ్చేంత వరకు శాశ్వత మరామత్తు పనుల షెడ్యూల్‌ను మార్చవలసిందిగా ఆర్ అండ్ బీ (R&B) సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈరోజు దేవస్థాన కార్యనిర్వహణాధికారికి అధికారికంగా లేఖ ద్వారా తెలియపరిచారు. ప్రస్తుతానికి రోడ్డు పనులు నిలిపివేసి, భక్తుల వాహనాల రాకపోకలకు వీలుగా రోడ్డును తాత్కాలికంగా పునరుద్ధరించడం జరుగుతుంది. ఎండ తీవ్రత తగ్గి, వాతావరణం అనుకూలించిన వెంటనే తిరిగి ఘాట్ రోడ్డు శాశ్వత ఆధునీకరణ పనుల పూర్తి షెడ్యూల్‌ను భక్తులకు ముందుగానే తెలియజేస్తాము.కాబట్టి రేపు అనగా మే 29 శుక్రవారం ఉదయం నుండి దేవస్థానం ఘాట్ రోడ్ వైపు వాహనాలు యధావిధిగా అనుమతి స్తామని, భక్తులు, వాహనదారులు ఈ మార్పును గమనించి దేవస్థాన సిబ్బందికి సహకరించవలసిందిగా ఆలయ అధికారులు కోరారు.



# విత్తన దుకాణాల్లో తనిఖీలు

**సత్తెనపల్లి మే 28 (మనసులో మాట)**

సత్తెనపల్లి పట్టణంలోని పలు విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విత్తన దుకాణదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా విత్తన ధరల పట్టిక, రోజువారి విత్తన నిల్వలు వివరాలు ప్రతి ఒక్క డీలర్ షాపు నందు ప్రదర్శించాలని ఆదేశించారు. విత్తన డీలర్లు రైతులకు తప్పకుండా విత్తన అమ్మకాలు బిల్లులు ఇవ్వాలన్నారు. ప్రతి రైతు లైసెన్స్ ఉన్న విత్తన అధీకృత డీలర్ నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పారు. విత్తన షాపుల నందు స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు మరియు ఫారం సి పత్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులు అధీకృత డీలర్ల వద్దే విత్తన కొనుగోలు చేయవలెను మరియు తగు రసీదు పొందవలెను. రసీదు పంట కాలం మొత్తం తమ వద్ద ఉంచుకోవాలి అని తెలిపారు. నకిలీ ప్రత్తి విత్తనాలు, గ్లైసిల్ బిటి ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. గ్రామాలలో గుడ్డ సంచులలో మరియు ప్యాకింగ్ లేనటువంటి ప్రత్తి విత్తనాలు అమ్మకాలు జరిపినట్లైతే సమాచారం వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. రవిబాబు సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# 33%రిజర్వేషన్‌తో మహిళా శక్తికి నిజమైన గౌరవం

**గుంటూరు మే 28 (మనసులో మాట )**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంతోషం, అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందన్నారు. “హ్యాపీ, హెల్దీ, వెల్దీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు గారి లక్ష్యం” అని పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం, ఆర్థిక సామాజిక ఉన్నతి కోసం ఏర్పడిన



తెలుగుదేశం పార్టీ ప్రయాణం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ సాగిందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుండి నేటి యువనేత నారా లోకేష్ వరకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పోరాడారని తెలిపారు. ఆగస్టు సంక్షోభం నుంచి యువగళం పాదయాత్ర వరకు తెలుగుదేశం పార్టీ ఎన్నో రాజకీయ తుఫాన్లను ఎదుర్కొన్నప్పటికీ మరింత బలంగా ఎదిగిందన్నారు.2014 రాష్ట్ర విభజన తర్వాత తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లో కూడా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, కానీ తరువాతి పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. “ఆడపడుచుల కన్నీరు, తల్లుల ఆవేదన, కార్యకర్తలపై జరిగిన దాడులు తెలుగుదేశం పార్టీని మరింత కఠినంగా మార్చాయి” అని పేర్కొన్నారు. కొన్ని సంఘటనలు ఆవేదన కలిగిస్తే మరికొన్ని రక్తం మరిగించేలా చేశాయని, కానీ నిప్పుల కొలిమిలోనూ పోరాడే శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు.

తాను ఈ వేదికపై ఎమ్మెల్యేగా, పొలిట్ బ్యూరో సభ్యురాలిగా మాత్రమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు చెందిన రజక జాతి ముద్దుబిడ్డగా, ఒక సాధారణ కార్యకర్తగా మాట్లాడుతున్నానని గళ్ళా మాధవి తెలిపారు. “ఈ రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న వల్లే సాధ్యం. ప్రజల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహర్షి చంద్రన్న నాయకత్వమే రాష్ట్రానికి దిక్సూచి” అని కొనియాడారు. “జై చంద్రన్న అంటూ ప్రాణాలను సైతం లెక్క చేయని కార్యకర్తలు మన బలం. మంచికి మంచి, చెడుకు చెడు అనే సిద్ధాంతంతో పనిచేసే పార్టీ తెలుగుదేశమేనని మాధవి అన్నారు

# వైసీపీ నేత రాము మృతి పార్టీకి తీరని లోటు

**వేమూరు మే 28 మనసులో మాట**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు, చావలి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గోపాలం రాము అనారోగ్యంతో మృతి చెందారు, ఆయనకు భార్య ఉన్నారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాము గురువారం ఉదయం మృతి చెందారు.విషయం తెలుసుకున్న వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు,పార్టీ నాయకులు,రాము మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.పార్టీ విధానాల పట్ల అంకితభావంతో పనిచేసే రాము మృతి పార్టీకి తీరని లోటని అశోక్ బాబు శ్రద్ధాంజలి ఘటించారు. రాము అకాల మృతి పట్ల పార్టీ నాయకులు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు,డి సి ఎం ఎస్ మాజీ అధ్యక్షులు గాజుల మోహన్, మాజీ ఎంపీపీ విష్ణుమొలకల వెంకటరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు దాసరి ముత్తయ్య, మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు, చందోలు డేవిడ్ విజయ్ కుమార్, గాజుల చిన్నబాబు, తదితరులు రాము మృతి పట్ల తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. అదేవిధంగా టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ దండే వెంకట సుబ్బారావు,రాము మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. శుక్రవారం ఉదయం రాము అంత క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.







# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీ రామారావు
- పరిటాల యువసేన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన టిడిపి నాయకులు

**రేపల్లె మే 28మనసులోమాట**

తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచంలో దశ దిశల వ్యాప్తంగా చాటి చెప్పిన నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం నేటితో ముగిసింది ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి అతికొద్ది కాలంలోనే అధికారం చేపట్టిన వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు అధికారం చేపట్టిన తర్వాత పటేల్ పట్వారి విధానాన్ని రద్దు చేశారన్నారు మహిళలకు ఆస్తులు సమాన హక్కు కల్పించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు వృద్ధులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించిన వ్యక్తి చౌక ధరల దుకాణాల ద్వారా రూపాయికి కిలో బియ్యాన్ని అందించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు అని అన్నారు.

తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీ రామారావు అని ఆయన కొనియాడారు ప్రతి సంవత్సరం నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ మహానాడు జరుపుకోవడం తెలుగుదేశం పార్టీ శ్రేణులలో ఉత్సాహాన్ని నింపేందుకు పలు తీర్మానాలు చేసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. సంక్షేమ పరకాల దార్శనికుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ మోపిదేవి రాజీవ్ గారు,మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ , నియోజకవర్గ పరిశీలకులు nశ్రీమతిu అన్నాబత్తుని జయలక్ష్మి , పంతాని మురళీధరావు జి వి నాగేశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు



## పెరవలి లో 2వ రోజు ఘనంగా మహానాడు2026

**వేమూరు మే 28 మనసులో మాట**

వేమూరు నియోజక వర్గం పెరవలి గ్రామంలో గురువారం వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సూచనల మేర పెరవలి క్లస్టర్ ఇంచార్జ్ దాది లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్థానిక తిరుమలతిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో మహానాడు వేడుకలు రెండవ రోజు ఘనంగా జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు యేమినేని సీతారాం తెలిపారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు సమావేశంనకు విచ్చేయగా మహానాడు డిజిటల్ హైబ్రిడ్ విధానంలో ఘనంగా జరిగిందన్నారు.అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు ప్రజలు పాల్గొన్నారని సీతారాం తెలిపారు. ముందుగా నందమూరి తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారని. అనంతరం ఎన్టీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా కేకును కట్ చేసి ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.

ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు యేమినేని శేషగిరిరావు,పెరవలి పిఏసిఎస్ అధ్యక్షులు ఉక్కుర్తి నాగయ్య, డిసి అధ్యక్షులు దండే వెంకట సుబ్బారావు, కుంచే హరి నారాయణ, నాయకులు ప్రసాదం రామయ్య,మేరా వర్ధిని,మన్నే వేణుగోపాలకృష్ణ(పసి),బండారు సూరిబాబు,బలిజేపల్లి సుధాకర్,దాసరి శ్రీనివాసరావు,దాసరి సాంబశివరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు దాసరి సాంబయ్య దాసరి వెంకట శివరావు మన్యం నాగరాజు దాసరి సాయి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

# విద్యతోనే మాదిగల అభివృద్ధి,ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందుకోవాలి

- ఇస్సపాలెంలో విద్యార్థులు, పెద్దల చైతన్య సదస్సు
- మంద కృష్ణ మాదిగ పిలుపుతో '40 రోజుల గో టు విలేజ్' ప్రోగ్రాం
- జులై 7న గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా పండుగ
- ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గం ఇంచార్జి చిరుగూరి నాగరాజు మాదిగ,
- మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు దాసరి నాగయ్య మాదిగ



**నరసరావుపేట మే 28 (మనసులో మాట)::**

మాదిగ సామాజిక వర్గంలో విద్యా విప్లవం రావాలని, డ్రాప్ అవుట్స్ (బడి మానేసే వారి సంఖ్య) పూర్తిగా తగ్గించి అక్షరాస్యతను పెంపొందించుకోవాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు దాసరి నాగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి చిరుగూరి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఇస్సపాలెం గ్రామంలో మాదిగ విద్యార్థులు, పెద్దలతో కలిసి ప్రత్యేక చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుమ్మరికుంట లింగయ్య మాదిగ, ఆలూరి లక్ష్మయ్య మాదిగ, రామచంద్రపు పెద్ద యాకోబు మాదిగ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అత్యంత వెనుకబడిన కులంగా ఉన్న మాదిగలు ఆర్థిక, సామాజిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కావద్దని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం నుంచి బయటపడాలన్నా, ఉన్నత స్థానాలకు చేరాలన్నా చదువు ఒక్కటే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఇందుకోసమే ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జులై 5 వరకు 40 రోజుల పాటు "గో టు విలేజ్" కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన విద్యా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతున్న నేపథ్యంలో, మాదిగ జాతి సుమారు 30 ఏళ్ల పాటు నిరంతరం చేసిన పోరాట ఫలితంగా లభించిన 6% రిజర్వేషన్ సదుపాయాలను యువత, విద్యార్థులు పూర్తిగా అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, ఉన్నత విద్యా సంస్థల్లో లభించే ఈ అవకాశాలతో మాదిగ జాతి సమాజంలో సగర్వంగా రాణించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు కూచిపూడి రమేష్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జులై 7న ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలను నిర్మించుకోవాలని కోరారు. ఆ రోజును "మాదిగ జాతి పండుగగా" జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ చైతన్య సదస్సులో స్థానిక నాయకులు, కార్యకర్తలు దంతం ఏసు మాదిగ, రామచంద్రపు రాంబాబు మాదిగ, పొంగులూరి మరియదాసు మాదిగ, చల్లగుల్ల చిన్నారయ్య మాదిగ, కాల్వ నరసయ్య మాదిగ, రామచంద్రపు నాగేశ్వరరావు మాదిగ, దుర్గి నటపల్లి కళ్యాణ్ మాదిగతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమకు త్యాగానికి ప్రతిక బక్రీద్ పర్వదినం

**రేపల్లె మే 28మనసులోమాట**

ప్రేమకు త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని ముస్లిం సంఘ పెద్దలు తెలియజేశారు గురువారం బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని ఉయ్యూరు వారి పాలెం రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద పెనుమూడి రహదారి ప్రక్కన ఉన్న ఈగ్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని దానధర్మాలు చేశారు. పర్వదిన సందర్భంగా జంతువులను బలిదానం చేసి మాంసం మూడు భాగాలుగా విభజించి ఒక భాగం పేదలకు ఒక భాగం స్నేహితులకు ఒక భాగం కుటు పంచుకున్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు ఓల్డ్ టౌన్ తూర్పు జామియా మస్జిద్ రేపల్లె ముస్లిం సోదరులు అందరూ కలసికట్టుగా నమాజ్ చేయుటకు ఈద్గా మైదానంలోకి అల్లాహు అక్బర్ తక్బీర్ చదువుచు ఈద్గా మైదానంలోకి వెళ్ళుచున్న ఓల్డ్ టౌన్ తూర్పు జామియా మస్జిద్ రేపల్లె ముస్లిం సోదరులు దైవభక్తితో అల్లా మొహమ్మద్ ప్రవక్తగారి బోధనలు అనుసరించి వారి యొక్క అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడుచుకుంటూ హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ అధా నమాజ్ కొరకు ఓల్డ్ టౌన్ ఈద్గా మైదానంలోకి నమాజు చేయుటకు వెళుతున్న తూర్పుజామియామస్జిద్ముస్లిం సోదరులుఅల్లాహుఅక్బర్...

# గర్భిణిలు, శిశువుల కోసం అత్యాధునిక వైద్యం

- గుంటూరు జీజీహెచ్ మాతా-శిశు సూపర్ స్పెషాల్టీ బ్లాక్ లో ప్రారంభమైన శస్త్ర చికిత్సలు
- ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో 10 థియేటర్లు సిద్ధం
- శిశువుల అత్యవసర చికిత్స కోసం టోటల్ బాడీ కూలింగ్ మెషిన్లు, హై ఫ్రీక్వెన్సీ వెంటిలేటర్లు రెడీ
- సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణానికి,
- జింఖానా తరపున రూ. 100 కోట్ల వ్యయం
- మెషిన్లు, పరికరాల కొనుగోళ్లకు రూ. 27 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం









**గుంటూరు మే 28 (మనసులో మాట )::**

పేదలకు ఉత్తమ వైద్య సేవల్ని చేరువ చేయడంలో కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోనే తొలిసారిగా గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో ఒకే భవనంలో మహిళలు, గర్భిణిలు, శిశువులు, పిల్లల కోసం అత్యాధునిక సౌకర్యాలతో ఉచిత వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా రూ.127 కోట్ల వ్యయంతో 600 పడకలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో డాక్టర్ కనూరిజింఖానా 'మాతా శిశు సంరక్షణ సూపర్ స్పెషాల్టీ బ్లాక్ 'లో మహిళల మాతృత్వానికి సంబంధించిన అత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్సల కోసం సిద్ధంచేసిన ఏడు ఆపరేషన్ థియేటర్లు గురువారం నుంచి అందుబాటులోనికి రావడం ప్రారంభమైంది. తొలి రోజు (గురువారం)) రెండు ఆపరేషన్లు జరిగాయి. ఇవి కాకుండా శిశువులు, పిల్లల కోసం ప్రత్యేకంగా మూడు ఆపరేషన్ థియేటర్లు ఇక్కడ సిద్ధం చేశారు. ఈ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో

వైద్య సేవలను ఇటీవల సీఎం శ్రీ చంద్రబాబు ప్రారంభించారు. ఎక్విప్మెంట్స్ పనితీరు గమనించడం పూర్తి కావడంతో అత్యాధునిక సౌకర్యాల మధ్య శస్త్ర చికిత్సలు గురువారం నుంచి మొదలయ్యాయి. శిశు సంరక్షణలో కీలకంగా వ్యవహరించే 'టోటల్ బాడీ కూలింగ్', హై ఫ్రీక్వెన్సీ వెంటిలేటర్లు వంటి అత్యాధునిక సదుపాయలు ఈ బ్లాక్ లో కల్పించారు.

ఐదు అంతస్తుల్లో కలిపి సిద్ధం చేసిన 600 పడకల్లో 300 గైనిక్, 120 నవజాత శిశువులు, 12 ఏళ్లలోపు కలిగిన చిన్నారుల కోసం 180 చొప్పున పడకలు కేటాయించారు. వేలల్లో, లక్షల రూపాయల్లో వ్యయంతో కూడుకున్న వైద్యం

పేదలకు ఇక్కడ ఉచితంగా అందుబాటులో ఉంది. క్లిష్టమైన కేసులకు గుంటూరు జీజీహెచ్ రిఫరల్ సెంటర్ గా సేవల్ని అందిస్తోంది.

**మంత్రి శ్రీ సత్యకుమార్ చొరవతో..**

గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య సేవల్లో భాగంగా అత్యాధునిక పెట్ స్కాన్ సౌకర్యాన్ని రూ.18 కోట్లతో కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇందుకు అదనంగా మహిళలు, శిశువుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం సూపర్ స్పెషాల్టీ బ్లాక్ ను అన్ని రకాల సౌకర్యాలతో సిద్ధంచేసింది. నిర్మాణాలకు రూ.100 కోట్లను జింఖానా వారు వ్యయం చేయగా మిగిలిన రూ. 27 కోట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వం తరపున సమకూర్చారని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ వెల్లడించారు. అవసరాలకు నియామకాలను చేపట్టేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇక్కడ ఏడుగురు గైనిక్ ప్రొఫెసర్లు,ఆరుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 18 అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారు. 60 మంది పీజీలు, ముగ్గురు సీనియర్ రెసిడెంట్స్ ప్రస్తుతం గైనిక్ విధుల్లో ఉన్నారని సూపరింటెంట్ వివరించారు. గురువారం రెండు ఆపరేషన్ జరిగాయని, అవసరాలకు అనుగుణంగా వాటి సంఖ్య పెంచుతామని, ఇందుకు తగ్గట్లు ఆపరేషన్ థియేటర్లు సిద్ధం చేశామని చెప్పారు.

**డెలివరీ థియేటర్ల పక్కనే నవజాత శిశు సంరక్షణ కేంద్రం***

అత్యవసర సిజేరియన్ ప్రసవాలు, గర్భ సంచి తొలగింపు, అండాశయ సిస్ట్ వంటి గైనిక్ శస్త్రచికిత్సలు, ట్యూబెక్టమీ సహా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, రక్త స్రావం వంటి అత్యవసర ప్రసూతి కేసుల కోసం తక్షణ సర్జరీలు, డీఎం అండ్ సీ ఎంవీఏ ప్రొసీజర్లు ఇక్కడ చేసేందుకు అవసరమైన అన్ని రకాల పరికరాలు/మెషిన్లు ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సూపర్ స్పెషాల్టీ బ్లాక్ లో సమకూరాయి. హై రిస్క్ కేటగిరి వారికి ప్రత్యేక వార్డు ఉంది. అబ్స్టెట్రిక్ ఐసీయూ ప్రత్యేకంగా ఉంది. ప్రసవానంతరం శిశువుల్లో ఉన్నత చికిత్స నిమిత్తం పంపించాల్సిన 'స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్' డెలివరీ రూము పక్కనే ఉందని గైనిక్ హెచ్ ఓ డీ డాక్టర్ అరుణ వేము తెలిపారు. మాతా శిశు సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఆధునిక వసతులతో ఏర్పడ్డ ఈ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో భవిష్యత్తులో ఐవిఎఫ్ ట్రీట్మెంట్ కూడా అందుబాటులోనికి వస్తుందన్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. డెలివరీ థియేటర్ల పక్కనే నవజాత శిశువు సంరక్షణ కేంద్రాలు చాలాచోట్ల లేవు. డెలివరీ రూముల నుంచి దూరంగా ఉండే నవజాత శిశువు సంరక్షణ కేంద్రాలకు తీసుకువెళ్లే సమయంలో ఉండే వ్యయప్రయాసలు ఇకపై ఉండవని డాక్టర్ అరుణ చెప్పారు. వర్క్ స్టేషన్లు, ఇతర అత్యాధునిక పరికరాలు/ మెషిన్లు ఇక్కడ కల్పించారు. గైనిక్ విభాగాల్లో ఏడు ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి.

**శిశువుల కోసం 'టోటల్ బాడీ కూల్ మెషిన్లు'**

బిడ్డ పుట్టిన వెంటనే ఏడ్వకుండా ఉంటే మొదడుపై దుష్ప్రభావం పడకుండా ఉండేందుకు 'టోటల్ బాడీ కూల్ మెషిన్'లు ఉపయోగిస్తున్నారు. ఇవి ప్రస్తుతం 4 అందుబాటులో ఉన్నాయి. ఈ తరహా సౌకర్యం ఇతర ఆసుపత్రుల్లో లేదు. అత్యవసర చికిత్సలో భాగంగా శిశువులు నిమిషానికి 120 సార్లు గాలిపీల్చుకునే విధంగా 'హై ఫ్రిక్వెన్సీ వెంటిలేటర్లు' 10 వరకు సూపర్ స్పెషాల్టీ బ్లాక్ లో ఉన్నాయి. అలాగే... గర్భంలో ఉన్నప్పుడు పేగులో చేరే వ్యర్థం ద్వారా శ్వాశ పీల్చుకునేందుకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు 'నైట్రిక్ ఆక్సైడ్' (వాయువు) సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని పీడియాట్రిక్ విభాగం హెచ్ ఓ డీ దేవకుమార్ చెప్పారు.

## సుబాబుల్ ఇగుర్ను అక్రమంగా తుంచి వేస్తున్న కొందరు గొర్రులు వ్యాపారులు

**నాదెండ్ల మే 28, : మనసులో-మాట,**

నాదెండ్ల మండలం లోని పలు గ్రామాల్లో సుబాబుల్ ఇగురును అక్రమంగా తుంచి గొర్రెల,మేకలకు మేతగా తీసుకు వెళ్తున్న కొందరు అక్రమార్కులు.అసలే వేసవి కాలం ఆపై ఇగురు , మొక్కల ను నరికి వేస్తే లక్షలాది రూపాయలు పంట సాగు నష్టాల్లోకి వెళుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఈ సమస్య చాలా గ్రామాల్లో ఉన్నప్పటికీ మండలం లోని ఎండుగుంపాలెం గ్రామంలో ఎక్కువగా ఉంది. చుట్టు పక్కలు గ్రామాలకు చెందిన గొర్ల కాపరులను ఈ రోజు కొందరు రైతులు పొలాల్లో ఆకు ధ్వంసం చేసే సమయంలో పట్టుకుని మందలించి పంపారు.

## ఈద్-ఫిజల్ లో పాల్గొన్న ముస్లిం సోదరులు

- పలు గ్రామాల్లో ఎంతో ఘనంగా ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు,

**నాదెండ్ల మే 28, మనసులోమాట,**



నాదెండ్ల మండలంలోని, పలు గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ముస్లిం సోదరులు అందరూ నూతన వస్త్రాలు ధరించి మసీదులకు వెళ్లి అక్కడ నుండి ర్యాలీగా ఈద్గా మైదానానికి తరలి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా మతగురువులు బక్రీద్ పండుగ విశిష్టతను, త్యాగ నిరతని చాటి చెప్పి ప్రసంగాలు చేశారు. ప్రపంచ శాంతి మరియు మానవాళి సంక్షేమం కోసం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పేదలకు దానధర్మాలు నిర్వహించారు. ముఖ్యంగా ముస్లిం సోదరులు ఎక్కువ ఉన్న సాతులూరు, చందవరం, గోరిజవోలు, చిరుమామిళ్ల, తూబాడు నాదెండ్ల, కనపర్రు, అప్పాపురం, గణపవరం గ్రామాల్లో పెద్ద ఎత్తున బక్రీద్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులను రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# ఈడీ దాడులు కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యే

- సిపిఎం పల్నాడు జిల్లా నేత ఏపూరి గోపాలరావు
- నరసరావుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన
- కేంద్ర హోంశాఖ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**నరసరావుపేట మే 28 (మనసులో మాట)::**

కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ పినరయి విజయన్ మరియు పార్టీ అగ్రనేతల ఇళ్లపై కేంద్ర ప్రభుత్వం ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సోదాలు చేయించడాన్ని నిరసిస్తూ




సిపిఎం నరసరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేరళ రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశంలో కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాలను ప్రశ్నించే గొంతులను నొక్కాలనే కుట్రతోనే ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తోందని దుయ్యబట్టారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పినరయి విజయన్ మరియు సిపిఎం పార్టీ నాయకుల ఇళ్లల్లో సోదాలు చేసినా గాని ఎటువంటి ఆధారాలు దొరకలేదని, చివరకు ఈడీ అధికారులే క్లీన్ చిట్ ఇవ్వక తప్పలేదని గుర్తుచేశారు.తప్పుడు ఆరోపణలతో దాడులు జరిపించి భయభ్రాంతులకు గురి చేయాలని చూసిన కేంద్ర ప్రభుత్వం, హోంశాఖ మరియు సంబంధిత శాఖల మంత్రులు తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ నరసరావుపేట మండల కన్వీనర్ డి.శివకుమారి,రొంపిచర్ల మండల కన్వీనర్ వెంకటేశ్వర రాజు,పార్టీ ప్రముఖ నాయకులు సిలార్ మసూద్,రబ్బాని,సుభాష్ చంద్రబోస్,మస్తాన్ వలి, కొండ్రు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**వేటపాలెం మే 28 మనసులో మాట**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరిపేట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహం వద్ద గురువారం 103వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

సంక్షేమ రాజ్య సృష్టికర్తగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని, "సమాజమే దేవాలయం - పేద ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో ప్రజలకు సేవ చేసిన మహానేత అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెరుగు భాస్కర్, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు వోలుకుల అయ్యప్ప, బూత్ కన్వీనర్ గుత్తి కుమార్ బాబు, రామన్నపేట పంచాయతీ తెలుగుదేశం మాజీ అధ్యక్షులు వోలుకుల కోటయ్య, సజ్జ వెంకట సుబ్బారావు, పింజల సుబ్రహ్మణ్యం, గౌరబాత్తుని ప్రసాద్, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్..

- ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు
- ఒంగోలు నియోజకవర్గంలో రెండవ రోజు పండుగ వాతావరణంలో మహానాడు

**ఒంగోలు మే 28 (మనసులోమాట)**

తెలుగుదేశంపార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు రెండో రోజు వేడుకలు ఒంగోలు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఒంగోలు నగరంలోని పరిధిలోని క్లస్టర్3, కొత్తపట్నం మండలం లోని క్లస్టర్ 11, మరియు క్లస్టర్12 డిజిటల్ సభా వేదికలకు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్షేత్రస్థాయిలో



జరుగుతున్న ఈ సరికొత్త డిజిటల్ పసుపు పండుగలో భాగస్వాములయ్యారు. యుగ పురుషుడు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు జయంతిని* పురస్కరించుకొని, ఆయా క్లస్టర్ల వేదికల వద్ద అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అన్న ఎన్టీఆర్ జయంతి సంబరాల సంతోషాన్ని పంచుకుంటూ క్లస్టర్3 వేదిక వద్ద విచ్చేసిన కూటమి శ్రేణులకు, కార్యకర్తలకు కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ గారు చిరస్మరణీయంగా నిలిచిపోయారని, ఆయన ఆశయాల సాధన కోసమే చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని కొనియాడారు.అనంతరం పార్టీ కోసం దశాబ్దాలుగా జెండా మోస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న పలువురు సీనియర్ మరియు ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే , పరిశీలకులు శివప్రసాద్ ప్రత్యేకంగా శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి త్యాగాల వల్లే కూటమి చారిత్రాత్మక విజయం సాధించిందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు, తెలుగుదేశంపార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నరసరావుపేటలో ఘనంగా బక్రీద్ పండుగ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట మే 28 (మనసులో మాట)::**

నరసరావుపేట పట్టణంలోని షాదీ ఖానా వద్ద బక్రీద్ పండగ సందర్భంగా గురువారం ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ దైవిక కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ బక్రీద్ పండగ ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజం ఘనంగా జరుపుకునే పవిత్రమైన పండుగ. ప్రవక్త ఇబ్రహీం (అలైహిస్సలాం) అల్లాహ్‌కు చూపిన అపారమైన భక్తి, త్యాగం మరియు విధేయతకు సంకేతం ఈ పండుగ. తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన ఆ మహానుభావుని త్యాగ స్ఫూర్తిని ఈ రోజు ప్రతి ముస్లిం గుర్తు చేసుకుంటారని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎప్పుడూ అండగా ఉంటుంది. వారి అభివృద్ధి, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. నరసరావుపేట నియోజకవర్గంలో అన్ని మతాల ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారు. ఈ బక్రీద్ పండుగ కూడా అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు, ఇమాములు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బక్రీద్ సందర్భంగా అన్ని మతాల ప్రజల మధ్య సామరస్యం, ఐక్యతను పెంపొందించేలా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రేమకు త్యాగానికి ప్రతిక బక్రీద్ పర్వదినం

**రేపల్లె మే 28మనసులోమాట**

ప్రేమకు త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని ముస్లిం సంఘ పెద్దలు తెలియజేశారు గురువారం బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని ఉయ్యూరు వారి పాలెం రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద పెనుమూడి రహదారి ప్రక్కన ఉన్న ఈగ్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని దానధర్మాలు చేశారు. పర్వదిన సందర్భంగా జంతువులను బలిదానం చేసి మాంసం మూడు భాగాలుగా విభజించి ఒక భాగం పేదలకు ఒక భాగం స్నేహితులకు ఒక భాగం కుటు పంచుకున్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు ఓల్డ్ టౌన్ తూర్పు జామియా మస్జిద్ రేపల్లె ముస్లిం సోదరులు అందరూ కలసికట్టుగా నమాజ్ చేయుటకు ఈద్గా మైదానంలోకి అల్లాహు అక్బర్ తక్బీర్ చదువుచు ఈద్గా మైదానంలోకి వెళ్ళుచున్న ఓల్డ్ టౌన్ తూర్పు జామియా మస్జిద్ రేపల్లె ముస్లిం సోదరులు దైవభక్తితో అల్లా మొహమ్మద్ ప్రవక్త గారి బోధనలు అనుసరించి వారి యొక్క అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడుచుకుంటూ హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ అధా నమాజ్ కొరకు ఓల్డ్ టౌన్ ఈద్గా మైదానంలోకి నమాజు చేయుటకు వెళుతున్న తూర్పు జామియా మస్జిద్ ముస్లిం సోదరులు అల్లాహు అక్బర్...



## రొంపిచర్ల నుంచి గోగులపాడు వరకు భారీ బైక్ ర్యాలీ

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట మే 28 (మనసులో మాట)::**

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామంలో డిజిటల్ మహానాడు2026 కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం రొంపిచర్ల నుంచి గోగులపాడు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బైక్ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గోగులపాడులో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు క్లస్టర్ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ వ్యాప్తంగా అశేష సంఖ్యలో సభ్యులు తరలివచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ఇలాంటి కార్యక్రమాలు కీలకమని, డిజిటల్ మహానాడు ద్వారా గ్రామస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణానికి ఊతం ఇవ్వడమే లక్ష్యమని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కొల్లూరులో కలెక్టర్ ఎమ్మెల్యే ఆనందబాబు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం

**రేపల్లె మే 28మనసులోమాట**

వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనంద బాబు మరియు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వేమూరు నియోజకవర్గ పిజిఆర్ ఎస్ కార్యక్రమం షెడ్యూల్ ను ఆర్డీవో శ్రీదేవి తెలియజేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఉదయం సమయం: ఉదయం 10:00 గంటలకు కొల్లూరు మండలం, ఎంపీడీవో కార్యాలయం వద్దఈ వారం కొల్లూరు మండలంలో నియోజకవర్గ స్థాయిలోనిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొననున్నారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఈ కార్యక్రమంలో సమర్పించవచ్చు. గతంలో సమర్పించిన అర్జీలలో ఇంకా పరిష్కారం కాని సమస్యలను కూడా మరోసారి సమీక్షించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి శీఘ్ర పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను సమగ్రంగా పరిశీలించి, తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టబడతాయి. కాబట్టి వేమూరు నియోజక వర్గానికి చెందిన కూటమి నాయకులు, రైతులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ మరియు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

# పల్నాడు వైద్య రంగంలో అరుదైన మైలురాయి

- **రెండేళ్ల చిన్నారికి 'హై-రిస్క్' కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ సక్సెస్!**
- **నరసరావుపేట కొండవీడు ఈఎన్‌టీ ఆసుపత్రి వైద్యుల అద్భుత ప్రతిభ**
- **టార్చ్ ఇన్‌ఫెక్షన్ల సవాలును అధిగమించి చిన్నారికి పునర్జన్మ ప్రసాదించిన వైనం**
- **అంతర్జాతీయ స్థాయి అత్యాధునిక సాంకేతికతతో ఆపరేషన్ విజయవంతం**

**నరసరావుపేట మే 28 (మనసులో మాట)::**



పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రముఖ కొండవీడు ఈఎన్‌టీ హాస్పిటల్ వైద్యులు వైద్య రంగంలో మరో అరుదైన రికార్డును సృష్టించారు. పుట్టుకతోనే వినికిడి లోపంతో బాధపడుతున్న ఒక రెండేళ్ల చిన్నారికి అత్యంత సంక్లిష్టమైన, ప్రమాదకరమైన (హైరిస్క్) కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. పల్నాడు ప్రాంతంలోనే ఇలాంటి కార్పొరేట్ స్థాయి అత్యున్నత వైద్యం అందుబాటులోకి రావడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సదరు చిన్నారికి పుట్టుకతోనే వినికిడి శక్తి లేదని గమనించిన తల్లిదండ్రులు, పాపను నరసరావుపేటలోని కొండవీడు ఈఎన్‌టీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అయితే, పరీక్షించిన వైద్యులకు ఒక పెద్ద సవాలు ఎదురైంది. ఆ పాప శారీరకంగా చాలా బలహీనంగా ఉండటమే కాకుండా, అంతర్గత పరీక్షల్లో ప్రమాదకరమైన 'టార్చ్' ఇన్‌ఫెక్షన్లు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. చిన్నారి వయస్సు, శారీరక స్థితి రీత్యా ఇది ఎంతో హైరిస్క్ కేసు అయినప్పటికీ, వైద్య బృందం వెనకడుగు వేయలేదు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు, పరీక్షలు పూర్తి చేసి, తల్లిదండ్రుల పూర్తి అనుమతితో ఈ అత్యంత క్లిష్టమైన సర్జరీకి శ్రీకారం చుట్టారు. కొండవీడు హాస్పిటల్ చరిత్రలోనే జరిగిన మొట్టమొదటి కోక్లియర్ హైరిస్క్ కేసు అయినప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్య పరికరాలను ఇక్కడ ఉపయోగించారు. అత్యాధునిక సాంకేతికత సహాయంతో చిన్నారికి 'MEDEL' కోక్లియర్ ఇంప్లాంట్‌ను విజయవంతంగా అమర్చారు. ఈ సర్జరీని అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయడం కోసం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన, మెడ్‌ట్రానిక్ ఎం ఆర్ 8 డ్రిల్, కార్ల్ జైస్ మైక్రోస్కోప్, మెడ్‌ట్రానిక్ ఫేసియల్ నర్వ్ మానిటర్, వంటి అత్యాధునిక వరల్డ్ క్లాస్ ఇన్‌స్ట్రుమెంట్‌స్‌ను వైద్యులు ఉపయోగించారు. ఈ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతం చేయడంలో రాష్ట్రస్థాయి ప్రముఖ వైద్య నిపుణుల బృందం కీలక పాత్ర పోషించింది. ప్రధాన సర్జన్‌గా వ్యవహరించిన ప్రముఖ ఈఎన్‌టీ నిపుణులు డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో, గుంటూరు బయా ఈఎన్‌టీ ఆసుపత్రి అధినేత, ప్రముఖ మెంటార్ డాక్టర్ బయా సుధీర్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ సాగింది. వీరితో పాటు అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ కంజుల శ్రీ వర్షిణి, అనస్థీషియా నిపుణులు డాక్టర్ నాయక్, సహకార వైద్యులుగా డాక్టర్ విష్ణు రాజ్, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ సుధీర్ చంద్ర తదితరులు ఈ ఆపరేషన్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఇలాంటి సంక్లిష్టమైన ఆపరేషన్ల కోసం పేద, మధ్యతరగతి ప్రజలు హైదరాబాద్, విజయవాడ వంటి మెట్రో నగరాలలోని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ, ఇప్పుడు మన పల్నాడు జిల్లాలోనే ఇలాంటి అత్యాధునిక సాంకేతికతతో కూడిన కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావడం తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. వినికిడి లోపంతో శబ్దాల ప్రపంచానికి దూరమైన ఎందరో అమాయక పిల్లల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపడమే తమ ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

అత్యంత క్లిష్టమైన కేసును విజయవంతంగా పూర్తి చేసి చిన్నారికి పునర్జన్మ ప్రసాదించిన కొండవీడు వైద్య బృందాన్ని, ఈ శస్త్రచికిత్సకు సహకరించిన మెంటార్ డాక్టర్ బయా సుధీర్‌ను పల్నాడు ప్రాంత ప్రముఖులు, ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

- **ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్**
- **తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్-జిల్లా ఎస్పీ**

**నరసరావుపేట మే 28 (మనసులో మాట)::**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా బి.కృష్ణారావు ఐపీఎస్ మరియు ఇతర పోలీస్ అధికారులు కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నందమూరి తారక రామారావు అసాధారణ క్రమశిక్షణ, పట్టుదలతో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ఎదిగారన్నారు. కేవలం సినీ రంగంలోనే కాకుండా, రాజకీయాల్లోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే ప్రభంజనం సృష్టించి ముఖ్యమంత్రి అయ్యారని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయనలోని క్రమశిక్షణ, సేవాభావం, ప్రజల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయనకు భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రదానం చేసిందని, ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏడాది మే 28 వ తేదీన ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని ఎస్పీ తెలిపారు. 1996 జనవరి 18న ఆయన భౌతికంగా దూరమైనప్పటికీ, నటుడిగా,మహోన్నత నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పేరు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, ఆయన ఆశయాలు, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని చెప్పారు .ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (అడ్మిన్) జె.వి. సంతోష్,ఏఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, ఎంటి ఆర్ఐ గోపీనాథ్,హోంగార్డ్ ఆర్ఐ ఎస్. కృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA

# సాతులూరు లో ముగిసిన నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ జాతీయస్థాయి నాటిక పోటీలు

**నాదెండ్ల మే 28, మనసులోమాట,**

నాదెండ్ల మండలంలోని, సాతులూరు బండారుపల్లి వారి పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ నాల్గవ జాతీయస్థాయి నాటిక పోటీలు ఈ నెల 24వ తేదీ నుండి ఎంతో ఘనంగా నిర్వహించారు ప్రతిరోజు మూడు నాటికలతో పాటు చిన్నారుల నృత్య ప్రదర్శనలు నిర్వహించి పోటీలు తిలకించేందుకు హాజరైన మహిళలకు ప్రతిరోజు లక్కీ డిపుల్ ద్వారా రెండు కుక్కరులు, రెండు చీరలు, సీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. చివరి రోజైన గురువారం వజ్జ రామనాథం కళా ప్రాంగణంలో శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఢిల్లీ వారి మరో పుత్తడి బొమ్మ మానవతా ఎడ్లపాడు వారి బావ ఎప్పుడు వచ్చితివి ఉషోదయ కళానికేతన్ కాట్లపాడు వారిచే మంచి మనసులు నాటికలతో పాటు చిన్నారుల నృత్య ప్రదర్శన నిర్వహించారు. చివరి రోజు సుమో దొర గీతాలు గొట్టిపాటి రామారావు ఓయ్ అన్నారు బృందం జ్యోతి ప్రజ్వలన ముత్తవరపు అరుణకుమారి, సభా పరిచయం గరికపాటి వెంకట రామారావు, సమాధ్యక్షులు వజ్జ మధుసూదన్ రావు, ముఖ్య అతిథులు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సినీ ఆర్టిస్ట్ కల్ప లత, ఆత్మీయ అతిథులు కళా విపంచి గౌరవ అధ్యక్షులు రామరాజు శ్రీనివాసరావు, రంగస్థలం సినీ నటుడు సుబ్బరాయ శర్మ, వేదిక అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు, సి ఆర్ క్లబ్ సెక్రటరీ పావులూరి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ పురస్కార గ్రహీత మన్నెం శ్రీనివాసరావు, వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నాటిక పోటీలలో గెలుపొందిన విజేతలకు నృత్య ప్రదర్శన నిర్వహించిన చిన్నారులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాటక కళాపరిషత్ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత ఐదు రోజుల నుంచి ఈ నాటికి పోటీలు నిర్వహించటం జరిగింది అన్నారు. నాటిక పోటీలు చుట్టుపక్కల నుంచి వచ్చిన గ్రామాల వారిని, గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి నడింపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి ఎన్నో కష్టాలు అధికమించి ఈ నాటికి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సాతులూరు గ్రామానికి రంగస్థలం నాటికలకు పుట్టింది పేరు అన్నారు.



# మహానాడులో కార్యకర్తల రిజిస్ట్రేషన్ల అంశంలో కందుకూరు రికార్డ్

**కందుకూర్ మే 28 (మనసులో-మాట)**

కందుకూరు పట్టణంలో చిలకపాటి మధు క్లస్టర్ ఇంచార్జిగా ఉన్న క్లస్టర్ 6 రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే రాష్ట్రస్థాయిలో కందుకూరు నియోజక వర్గం 4వ స్థానంలో నిలిచింది. మన గౌరవ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పట్ల.... కార్యకర్తల్లో ఉన్న అభిమానానికి గొప్ప నిదర్శనం. చిలకపాటి మధు గారికి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు.

# ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

**గురజాల, మే 28 (మనసులో మాట ):**

గురజాల పట్టణంలోని బ్రహ్మానాయుడు కూడలి లో గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.

ఈకార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి ముఖ్యఅతిథులుగా పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణలమధ్య భూమిపూజను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని



ప్రపంచం నలుదిశలా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడి తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ చిరస్మరణీయులని అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీచేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంవద్ద పేదలకు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. చిత్రపటానికిఅనంతరం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పల్నాడు కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన టిడిపి వర్చువల్ మహానాడు కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నాగార్జునసాగర్ కుడికాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, నగరపంచాయతీ చైర్మన్ షేక్ బడేజానీ, నాయకులు నేలవెల్లి బొల్లయ్య, నవులూరి శ్రీరామ్మూర్తి, పోటు నాగేశ్వరరావు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ ఘనంగా బక్రీద్ వేడుకలు

**భట్టిప్రోలు మే 28 మనసులో మాట**

త్యాగం,సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మండల పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పట్టిక రోడ్డు అద్దె పల్లి ఐలవరం వేమవరం పల్లి కోన వెల్లటూరు గ్రామాల మసీదుల వద్దకు ఉదయం ముస్లిం సోదరులు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే అనంతరం ఊరేగింపుగా గ్రామాల సమీపంలో ఉన్న ఈద్గా ల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం(అ.స) వారి స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం,సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని,అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు,సుఖ శాంతులుతో జీవించాలని ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ "బక్రీద్ భక్తి ప్రార్థన నిర్వహించారు. ఆయా గ్రామాలలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రసంగాలు చేశారు.

# తెలుగుదేశం పుట్టుకతో రాజకీయ, సామాజిక విప్లవానికి బీజం

**చిలకలూరిపేట మే 28 మనసులో మాట**

తెలుగుదేశం పుట్టుకతో భారత రాజకీయచరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైందని, సామాజిక, రాజకీయ విప్లవానికి బీజం పడిందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగిన వారే నేడు లేకుండా పోయారన్నారు. ఎన్టీఆర్ జయంతి, మహానాడు రెండోరోజు సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తొలుత పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి, తర్వాత చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలు, పట్టణ పరిధిలోని టీడీపీ క్లస్టర్లను పరిశీలించి, అటెండెన్స్ ను పరిశీలించారు. సీనియర్ నాయకులతో మాట్లాడి, మహానాడు నిర్వహణ తీరు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మహానాడులో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. నాదెండ్ల లింగారావు పాలెం, సందెపూడి, సాతులూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి, పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చివరగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు లో ముగింపు వేడుకలలో మహిళలు తెలుగుదేశం పార్టీ పాటలకు నృత్యాలు చేసి ఆనంద్ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వబలం, పోరాటపటిమే పార్టీని ధృడపరిచింది

పార్టీని ఎంత అణచివేయాలని ప్రయత్నిస్తే అంతగా పైకి లేచిందని, అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతి చలవ, చంద్రబాబు నాయకత్వ, పోరాట పటిమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆయన పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని, దానివల్లే పార్టీ ఎన్నో ఉత్థానపతనాలు చూసిందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, పార్టీ తట్టుకొని ఒక ధృడమైన రాజకీయ శిఖరంలా నిలిచిందన్నారు.


**లోకేశ్ నిర్ణయం..జాతీయ రాజకీయాలకే దిక్సూచి**

పార్టీలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం, ఆ దిశగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని ప్రతి ఒక్కరూ అభినందించి తీరాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ నిర్ణయాన్ని భవిష్యత్ లో జాతీయ రాజకీయపార్టీలు అనుసరిస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళల నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు మంచి ఫలితాలే అందిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. మూడురోజుల మహానాడు పండగను దేశ ఆర్థిక భద్రతా దృష్ట్యా, రెండు రోజులకు కుదించి, అదికూడా హైబ్రిడ్ మోడ్ లో నిర్వహిస్తున్నామని, ప్రత్యక్ష మహానాడు కంటే దీనికే ప్రజల నుంచి ఎక్కువ స్పందన వచ్చిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నేడు (29న) నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రారంభమయ్యే కంటి వైద్య శిబిరం సాయంత్రం వరకు జరుగుతుందన్నారు.

## వర్చువల్ మహానాడు – పార్టీ బలోపేతంపై చర్చ





**నకరికల్లు, మే 28, మనసులో మాట:**

సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండల కేంద్రం లో రెండు క్లస్టర్లలో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. కనుమూరి బాజీ చౌదరి, నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ బలోపేతం, మహానాడు విజయవంతంపై చర్చించారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. మహానాడును విజయవంతం చేయడంలో అందరూ సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాగి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మార్చాలి

- విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మార్చాలి.
- అధిక లోడులతో పాడైపోతున్న ట్రాన్స్ఫార్మర్లు



**కొల్లూరు మే 28(మనసులో మాట):**

కొల్లూరు లోని వెంకటేశ్వర థియేటర్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్, గౌడ్ పాలెం వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్లను మార్చి కొత్త ట్రాన్స్ఫోర్ట్ వేయాలని ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు. ఎండ తీవ్రతకు ట్రాన్స్ఫార్మర్లు పాడైపోతున్నాయని వాటి స్థానంలో పాతవి తీసుకొచ్చి పెట్టడం వల్ల ఉపయోగం లేకుండా పోతున్నాయని అంటున్నారు. ఇలా పాత ట్రాన్స్ఫర్లు వేయటం వలన అధిక లోడు పడి పెట్టిన వెంటనే పాడైపోతున్నాయి. ఒక్కొక్క ట్రాన్స్ఫర్ మీద సుమారు 60 ఏసీలు ఉండటం వల్ల అధిక లోడు పడి పాడైపోతున్నాయి. కావున విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వాటి స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను పెడితే విద్యుత్తు అంతరాయ సమస్యలు తొలగుతాయని ప్రజలు గ్రామస్తులు అంటున్నారు. వేసవికాలంలో రాత్రి సమయంలో ఈ ట్రాన్స్ఫార్మర్లు పాడైపోవడం తో విద్యుత్ వినియోగదారులు నానా అవస్థలు పడుతున్నామని అంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో విద్యుత్ తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుములు వేస్తూ నగదును వసూలు చేస్తున్నారు. కానీ కొత్త ట్రాన్స్ఫార్మర్లను అమర్చడానికి మాత్రం అధికారులు పట్టి పట్టినట్టు ఉంటున్నారని విద్యుత్తు వినియోగదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్ఫార్లను పెట్టడం వల్ల వినియోగదారులు ఊపిరి పీల్చుకుంటారని అంటున్నారు. ఇంఛార్జ్ ఏఈఈ సాయి రామకృష్ణ కొల్లూరు.... ఈ సమస్యపై ఏఈఈ ని వివరణ కోరగా కొల్లూరులో మొత్తం ఎనిమిది ట్రాన్స్ఫార్మర్లకు ఎస్టిమేషన్ వేసి పంపిస్తున్నట్లు తెలిపారు. కొత్త ట్రాన్స్ఫార్మర్లు రావడానికి వారం రోజులు పడతాయని అప్పటివరకు పాత ట్రాన్స్ఫార్మర్ మీద విద్యుత్ బ్యాలెన్స్ చేసుకుంటూ పని చేస్తామని అన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన కన్నా



**సత్తెనపల్లి మే 28 (మనసులో మాట) :** సత్తెనపల్లి పట్టణం నందు టీవీ9 రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న మీరావత్ శ్రీనాథ్ నాయక్ బుధవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు . వారి మరణ వార్త తెలుసుకొని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గురువారం వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్ట్ మీరావత్ శ్రీనాథ్ నాయక్ కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తండ్రి మృతిని జీర్ణించుకోలేక ఆ చిన్నారులు, ఆయన తల్లి పడే బాధ ఉన్న వర్ణాతీతం. ఆయన కుటుంబాన్ని జర్నలిస్టులు, సత్తెనపల్లి కి చెందిన ప్రముఖులు పరామర్శించారు.

## నందిగామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోచందర్లపాడు బస్టాండ్ వద్ద ధర్నా



**నందిగామ మే 28 మనసులో మాట:**

కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, కేరళం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విజయన్ ఇంటిపై ఈడీ దాడులు చేయడానికి ఖండిస్తూ, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ.దేశంలో ఉన్న అన్ని వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ తనకు వ్యతిరేకంగా నిలబడేవారిపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు.కేరళం మాజీ ముఖ్యమంత్రి విజయన్ ఇంటిపై ఈడీ దాడులు నిర్వహించటం,ఏదో అవినీతి జరిగిందని తప్పుడు ప్రచారం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ అధికార దుర్వినియోగం బెడిసికొట్టడం జరిగిందని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులపై అవినీతి ముద్ర వేయడం అంటే సూర్యునిపై ఉమ్మువేయటమే నని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన సంకుచిత బుద్ధిని విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం,చనుమోలు సైదులు, కర్రి వెంకటేశ్వరరావు, గోపి నాయుక్,లాల్ సాలయ్,శ్రీనివాస్,హుస్సేన్,దమోదర్,పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టీవీ9 జర్నలిస్టు మృతి

**సత్తెనపల్లి మే 28 (మనసులో మాట) :**



సత్తెనపల్లి పట్టణం నందు టీవీ9 రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న మీరావత్ శ్రీనాథ్ నాయక్ బుధవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు . వారి మరణ వార్త తెలుసుకొని స్థానిక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మరణ వార్త తెలిసిన వెంటనే పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. జర్నలిస్ట్ మీరావత్ శ్రీనాథ్ నాయక్ కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తండ్రి మృతిని జీర్ణించుకోలేక ఆ చిన్నారులు, ఆయన తల్లి పడే బాధ ఉన్న వర్ణాతీతం. ఆయన కుటుంబాన్ని జర్నలిస్టులు, సత్తెనపల్లి కి చెందిన ప్రముఖులు పరామర్శించారు.

## సిపిఎం నాయకుల రెండు నాలుకల దోరణులను ఖండిస్తున్నాము కె శర్మ



**నందిగామ మే 28 మనసులో మాట :** రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఈడికి పోలీసు వారికి సహకరించొచ్చుగా మీ దగ్గర తప్పేమీ లేకపోతే అప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాలు అని ప్రచారం చేయొచ్చుగా బంగారం స్మగ్లింగ్ లో వారి పేరు వినిపించబట్టే కదా ఇవాళ ఈడి దాడి జరిగింది మరి ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నటువంటి వాళ్ళు చట్టానికి సహకరించొద్దా అంటే మీ మీద ప్రభుత్వ విచారణ సంస్థలు దాడులు చేయకూడదా ఆర్థిక నేరాలు ఉగ్రవాదం కన్నా ప్రమాదం ఇదే మీరు మోడీ మీద ఆరోపణలు వచ్చినప్పుడు చట్టాలను గౌరవించాలి సహకరించాలి అని చెప్పి గుజరాత్ అల్లర్ల కేసుల్లో ధర్నాలు చేసి రోడ్డెక్కిన పరిస్థితి ఇవాళ్లేమో మా మీద దాడులు చేయకూడదు అంటూ పినరాయి విజయన్ దైవాంశ సంభూతుడన్నట్టు అధికారుల మీద దాడులు చేస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం ఈ రెండు నాలుకల దోరణులు మీ పార్టీని ఈ స్థితికి తీసుకొచ్చినయ్. బిజెపిని చూపిస్తూ అన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకొని మీ సిద్ధాంతాన్ని మరిచిపోయిన మీరు రాజ్యాంగానికి అతీతంగా ప్రవర్తిస్తున్నారుఅని బీజేపీ అనుభవ నాయకుడు కేదార్ నాద్ శర్మ అన్నారు.

# మహిళా లోకానికి ఇది గర్వకారణమైన రోజు ప్రభుత్వ విప్

## - తంగిరాల సౌమ్య



**నందిగామ 28 మనసులో మాట :** మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రానున్న ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించడంపై నందిగామ శాసనసభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఒక మహిళా ప్రజాప్రతినిధిగా లోకేశ్ ప్రకటన నా హృదయాన్ని ఆనందంతో, గర్వంతో నింపింది. ఇది ఎన్నికల నినాదం కాదు... మహిళలను పాలనా పీఠాలపై కూర్చోబెట్టి, నిజమైన పాలకులను చేసే చారిత్రాత్మక సంకల్పం" అని కొనియాడారు. మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ అచంచల నిబద్ధతతో పనిచేస్తోందని ఆమె గుర్తుచేశారు. యుగపురుషుడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి నాడే వారికి సమాజంలో ఆత్మగౌరవాన్ని అందించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా విప్లవం ద్వారా ప్రతి మహిళను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించి, ఒక శక్తిగా నిలబెట్టారు. నేడు అదే స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తూ యువనేత నారా లోకేశ్ చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు ప్రకటించడం ద్వారా.వారిని కేవలం ఓటర్లుగానే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే కీలక నిర్ణయాత్మక శక్తులుగా మారుస్తున్నారని సౌమ్య పేర్కొన్నారు.

# బాపట్ల ఏరియా ఆస్పత్రిలో ఎక్స్‌రే విభాగం నిర్లక్ష్యం..?




- పేషెంట్ల చేతులతోనే ఎక్స్‌రే ప్లేట్లు తుడిపించిన సిబ్బంది
- సూపరింటెండెంట్ కృషికి విరుద్ధంగా కిందిస్థాయి ఉద్యోగుల వ్యవహారం

**బాపట్ల మే 28 (మనసులో-మాట):** బాపట్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో సూపర్నెంట్ డాక్టర్ సిద్ధార్థ, ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి జరుగుతున్నప్పటికీ, కొంతమంది కిందిస్థాయి ఉద్యోగుల వ్యవహారం మాత్రం విమర్శలకు తావిస్తోంది.తాజాగా ప్రభుత్వ ఆస్పత్రి ఎక్స్ రే విభాగంలో చోటుచేసుకున్న ఘటన పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాలుకు ఎక్స్‌రే తీయించుకోవడానికి వచ్చిన ఓ పేషెంట్‌కు పరీక్ష పూర్తయిన అనంతరం,అక్కడి సిబ్బంది దూదిని, ఒక లిక్విడ్‌ను ఇచ్చి ఈ ప్లేట్‌ను శుభ్రంగా తుడవండి అంటూ పేషెంట్‌తో వచ్చిన వ్యక్తి చేత ఎక్సరే పలకలను తుడిపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఆస్పత్రి సిబ్బందికి ఎప్పుడు కప్పుడు చేతులు శుభ్రం చేసుకోవడానికి రక్షణ చర్యలు కింద శానిటైజేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. కానీ చికిత్స కోసం వచ్చే సామాన్య రోగులకు అలాంటి సౌకర్యాలు ఉండవు. ఆరోగ్య సమస్యతో ఆస్పత్రికి వచ్చిన వ్యక్తులతోనే ఆస్పత్రి పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం నుంచి జీతాలు పొందుతూ, ప్రజలకు సేవలు అందించాల్సిన కొంతమంది ఉద్యోగులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.ఈ ఘటనపై ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి, ఎక్స్‌రే విభాగంలో నిజంగా ఏమి జరిగిందనే దానిపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లు,వారి బంధువులు కోరుతున్నారు.

# నేటితో ముగిసిన డిజిటల్ మహానాడు



- కేక్ కట్ చేస్తున్న మహిళలు, కనగాల మధుసూదన్ ప్రసాద్.

**కొల్లూరు మే 28(మనసులో మాట):** కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపంలో డిజిటల్ మహానాడు ను అత్యంత వైభవంగా నిర్వహించారు. క్లస్టర్ 8 ఇన్చార్జి, బాపట్ల జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు కనగాల మధుసూదన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధుసూదన్ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రాజకీయాల్లో విలువలు, ప్రజల పట్ల నిబద్ధత, సేవా భావం ఎలా ఉండాలో ఎన్టీఆర్ తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు. సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించి మహిళలను అలరించాతన్నారు. అనంతరం కేకును కట్ చేశారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువత పాల్గొని మాట్లాడుతూ డిజిటల్ మహానాడు కార్యక్రమం రెండవ రోజున పండుగ వాతావరణం నెలకొల్పిందన్నారు. నారా లోకేష్ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో పథకాలను అమలు చేయిస్తూ మహిళలను ముందుకు నడిపిస్తున్నారు అన్నారు. కొల్లూరు మండల యూనిట్ ఇంచార్జీలు, బూత్ కమిటీ మెంబెర్స్, కుటుంబ సాధికార సభ్యులు, గ్రామ స్థాయి మరియు మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ మహానాడు కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొని డిజిటల్ మీడియా ద్వారా మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు.

# ముస్లింలకు డాక్టర్ గజ్జల బక్రీద్ శుభాకాంక్షలు



**సత్తెనపల్లి మే 28 (మనసులో మాట):** సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగాల పండుగ బక్రీద్ కాగా, త్యాగం, సహనం.ఈ రెండూ బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. బక్రీద్ పండగ జరుపుకుంటారని, ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలి



- **జీవో పేపర్లను తగలబెడుతున్న రైతు,కౌలు రైతు సంఘం నాయకులు.**

**కొల్లూరు మే 28 (మనసులో మాట):**

పెంచిన కాంప్లెక్స్ ఎరువులు పురుగు మందుల ధరలు తగ్గించాలని కౌలు రైతు సంఘం కొల్లూరు మండల నాయకులు గొళ్ళ రాంబాబు అన్నారు. గురువారం అనంతవరం లో రాంబాబు మాట్లాడుతూ వారం రోజులలో విపరీతంగా పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత కిసాన్ సభ రైతు సంఘం, కౌలు రైతు సంఘాలు సంయుక్తంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.రైతు పండించిన పంటలకు మద్దతు ధర పెంచాలన్నారు.కాంప్లెక్స్ ఎరువులు బస్తా ధరలు వందల రూపాయల్లో పెంచి, రైతు పండించిన పంటకు మద్దతు ధర మాత్రం కేజీకి పైసలు పెంచడం దారుణమన్నారు. ప్రభుత్వం ఎరువుల కంపెనీలకు కొమ్ముకాసి రైతులను నట్టేట ముంచుతుందన్నారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతూ పై విధంగా రైతులను దగా చేయడం అన్యాయమని స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పంట పెట్టుబడి ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర నిర్ణయించాలని సిఫార్సు చేసినప్పటికీ ఆచరణలో ప్రభుత్వాలు అమలు చేయడం లేదు అన్నారు. మరోవైపు పెట్రోలు డీజిల్ ధరలు వారంలో నాలుగు సార్లు పెంచిందని అంతర్జాతీయ మార్కెట్లో ఈ కాలంలో ధరలు తగ్గుతున్నా భారత్ లో మాత్రం ధరలు పెరుగుతున్నాయన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఈ విధానాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత కిసాన్ సభ రైతు సంఘం కౌలు రైతు సంఘాలు సంయుక్తంగా గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు విధంగా పిలుపునిచ్చిందన్నారు. అనంతరం జీవో పేపర్లను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొనిగల సుబ్బారావు,బి. ఆగస్టీన్, గ్రామంలో కౌలు రైతులు మేడికొండ నాగేశ్వరరావు, గద్దె రవి. పాముల వేణు, మేడికొండ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో రోడ్డు ప్రమాదం.



**సత్తెనపల్లి మే 28 (మనసులో మాట):**

సత్తెనపల్లి నరసరావుపేట రోడ్డు చెక్ పోస్ట్ సమీపంలో బైకును ఆటో ఢీకొన్న సంఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే ఒక ఆటో డ్రైవర్ మద్యం మత్తులో వాహనాన్ని నడుపుతూ బైక్ను బలంగా ఢీకొట్టాడు. ఆటోపక్కకు పడింది. అదృష్టవశాత్తు ఆటోలో ఉన్నవారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ ప్రమాదంలో బైక్ ప్రయాణిస్తున్న ఓ బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి.ప్రమాదం కారణంగా అక్కడ కాసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ఎంత హెచ్చరిస్తున్నా, కొందరు తాగి వాహనాలు నడుపుతూ ప్రాణాలమీదకు తెస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లపై నిరంతర పోలీస్ పర్యవేక్షణ ఉండాలని స్థానికులు కోరుతున్నారు

# నరసరావుపేటలో వైభవంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



- **నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నివాళులు**

**నరసరావుపేట మే 28 (మనసులో మాట):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం నరసరావుపేట నియోజక వర్గంలో పసుపుమయంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, పట్టణంలోని అన్ని వార్డుల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉదయం నుంచే ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ మహానాడులో భాగంగా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లు, 10 కమ్యూనిటీ హాళ్లలో పార్టీ క్యాడర్ సమక్షంలో ఎన్టీఆర్కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, చిన్నారులకు బహుమతుల పంపిణీ, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. దీంతో నియోజకవర్గం మొత్తం పసుపు జెండాల రెపరెపలతో ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ విశిష్టతను తెలుగుదేశం పార్టీ ప్రజాసేవను వివరించారు. 1982 మార్చి 29న తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. సినిమా తెరపై రాముడిగా, కృష్ణుడిగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు. అప్పటివరకు ఢిల్లీని దేహీ అంటూ చేతులు చాచిన రాష్ట్రానికి 'తెలుగువాడి ఆత్మగౌరవం' అంటూ స్వాభిమానాన్ని నేర్పారని గుర్తుచేశారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్ల పథకం తెచ్చారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, మహిళా విశ్వవిద్యాలయం స్థాపించి సామాజిక విప్లవానికి నాంది పలికారు. మండల వ్యవస్థ, సింగిల్ విండో విధానం ద్వారా పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తెలుగు గంగ ప్రాజెక్టుతో రాయలసీమ, చెన్నై దాహార్తిని తీర్చారని కొనియాడారు. ఎన్టీఆర్ వేసిన బాటలో నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఏళ్లుగా ప్రజాసేవ చేస్తోంది. హైటెక్ సిటీ నిర్మాణం ఐటీ విప్లవం, డ్వాక్రా సంఘాలు, అన్న క్యాంటీన్లు, చంద్రన్న బీమా, రైతు రుణమాఫీ, పసుపుకుంకుమ వంటి ఎన్నో పథకాలతో పేదల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంది. నేడు కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలతో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు ఒక శకం ఒక చరిత్ర,ఆయన ఆశయ సాధన కోసం పేదల కన్నీళ్లు తుడిచేందుకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. నరసరావుపేట గడ్డపై ఎన్టీఆర్ స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ టీడీపీ నాయకులు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్‌చార్జిలు,మహిళా నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం..

## యువకుడికి తీవ్ర గాయాలు






**వేటపాలెం మే 28 మనసులో మాట:**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పరిధిలోని జాతీయ రహదారి216పై పందిళ్ళపల్లి సమీపంలోని ఎం3 రెస్టారెంట్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. చిన్నగంజాం మండలం మొలగాని వారి పాలెంకు చెందిన ములగాని భాగ్య రెడ్డి (తండ్రి: ములమందరెడ్డి) వరంగల్లో తాపీ మేస్త్రిగా పనిచేస్తూ, చీరాలలో పిల్లలకు చెప్పులు, బట్టలు కొనుగోలు చేసి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 1033 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా, వారు ఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం : మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి, మే 28, మనసులో మాట :**





తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా పసుపుదళం చేసుకునే పసుపు పండగ డిజిటల్ మహానాడు ముగింపు సందర్భంగా గురువారం మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు వేడుక మండల కేంద్రమైన కారంపూడి లో జరిగింది. ఈ పసుపు వేడుకను ప్రస్తుత ప్రజల ఆర్థిక స్థితి గతులను దృష్టిలో ఉంచుకొని, నెల్లూరులో జరుగుతున్న మహానాడు ఉత్సవాన్ని డిజిటల్ ద్వారా ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పసుపు వేడుకను జరుపుకుంటున్నట్లు శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు. బ్రహ్మానంద రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 1983 కి ముందు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రౌడీయిజం, గుండాయిజం ప్రజలంటే లెక్కలేని తనం, పేద ప్రజల ఆకలి బాధల మధ్య నుండి ఆవిర్భవించినదే తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. అప్పటిలో సినీ పరిశ్రమలో ఎక్కువ పారితోషకం తీసుకునే నందమూరి తారక రామారావు తన 60వ సంవత్సరంలో రాష్ట్ర ప్రజల బాధలను చూసి తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించి, అన్నిటికి శుభకరమైన పసుపు రంగును పార్టీ జెండాకు పులిమి తెలుగుదేశం పార్టీ జెండాగా ఆవిర్భావింప చేశారని అన్నారు. పార్టీ ఆవిర్భవించిన తొమ్మిది నెలలకే అధికారాన్ని కైవసం చేసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని సైతం ఆశ్చర్యపరిచే విధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం, పక్కా గృహాల నిర్మాణం, తెలంగాణలో పటేల్, పట్వారి వ్యవస్థను, ఆంధ్రాలో మునుసబ్, కరణాల వ్యవస్థలను రద్దు చేస్తూ, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పిస్తూ చట్టం చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుని, మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టిన దీశాలి మన అన్న నందమూరి తారక రామారావు అని చెప్పారు. గత 45 సంవత్సరాలుగా అన్న రామారావు గారి జయంతిని తెలుగుదేశం పార్టీ మహానాడు పేరట పసుపు పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తెలుగుదేశం అంటే అభివృద్ధని, సంక్షేమమని అన్నారు. 1996లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన చంద్రబాబు నాయుడు అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు తెలియజేశారని, అప్పటి 9 సంవత్సరాల ఆరు నెలల పరిపాలనలో తెలుగుదేశం పార్టీ చేసిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఏ రాష్ట్రంలోనూ ఎవరు చేయలేకపోయారని అన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగి దిక్కులేని పరిస్థితుల్లో విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రజలు అభివృద్ధి కాముకుడైన చంద్రబాబు నాయుడుని మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకొని విభజిత రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడుపుతున్న సమయంలో వచ్చిన, సార్వత్రిక ఎన్నికలలో మోసపూరితమైన మాటలు నమ్మి, ఒక్క ఛాన్స్ అని వైఎస్ఆర్సిపి పార్టీకి 151 సీట్లను కట్టబెట్టి రాష్ట్రాన్ని పరిపాలన చేయమని జగన్మోహన్ రెడ్డి చేతిలో పెడితే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ రాజధాని లేని రాష్ట్రంగా కొనసాగించారన్నారు. ఆ దుష్ట దుర్మార్గపు పాలనలో ఎంతోమంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని,జైళ్ల పాల అయ్యారని, ఆర్థికంగా చితికి పోయి దినావస్థకు దిగజారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు నాయకులను అతి దారుణంగా ఒకరిని గొంతు కోసి, మరొకరిని గొడ్డలితో నరికి చంపివేశారని విచారం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా తల్లి, పిల్ల కాంగ్రెస్ల పరిపాలనలో మాచర్ల నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధిని చూడలేదని విమర్శించారు. రహదారులు గుంతలతో చెరువులను మరిపించే విధంగా తయారు చేశారని అన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, అడ్డుకున్నవారిపై కేసులు బనాయించి దారుణంగా హింసించారని అన్నారు. అమరావతి అభివృద్ధిని ఆపేసి అడవిలా తయారు చేశారని, అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను అతి దారుణమైన పదాలతో కించపరిచి వారి వ్యక్తిత్వాన్ని హననం చేశారని, పోలవరాన్ని నిలువునా ముంచేశారని విమర్శించారు. ఇప్పుడు తగుదినమ్మ అంటూ ప్రజల మీద ఏదో మమకారం పుట్టినట్లుగా ధర్నాలని, దంటు పుల్లలని రోడ్ల మీదకు వచ్చి ధర్నాల నిర్వహిస్తే ప్రజాస్పందన, ప్రజల ఆదరణ లేక అవమానాల పాలయ్యారని అన్నారు. మాచర్ల నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో 2024 నుండి చూపిస్తున్నామని, చెరువులను తలపించే రహదారుల వద్దనుండి ప్రారంభించిన అభివృద్ధి పనులు ప్రతి గ్రామంలోనూ కనిపిస్తున్నాయని అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా అన్న నందమూరి తారక రామారావు 30 రూపాయల తో ప్రవేశపెట్టిన పెన్షన్ పథకాన్ని నేడు 4000, 6000, 16 వేల రూపాయలుగా పెంచుతూ వివిధ రకాలైన వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, శారీరక, మానసిక వికలాంగులు, డయాలసిస్ వ్యాధి ఉన్నవారికి పై విధంగా పెన్షన్ను పెంచుకొని వచ్చి దిగ్విజయంగా ప్రతినెల ఒకటో తారీఖున అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని బ్రహ్మానంద రెడ్డి గర్వంగా చెప్పారు. పల్నాటి ప్రాంతంలో మాచర్ల,దుర్గి, బొల్లాపల్లి మండలాల ప్రజలు ఎదురుచూస్తున్న వరికిపూడిసెల ఎత్తిపోతల పథకం ద్వారా 2028 నాటికి నీటిని అందిస్తామని, దానికనుగుణంగా పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలో కూడా కూటమి ప్రభుత్వమే ఉండటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతోనూ, అభివృద్ధి పనులతోనూ అభివృద్ధి పథం వైపు మన ప్రభుత్వ అధినేతల త్రయం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ లు పరిగెత్తిస్తున్నారని చెప్పారు. 2024లో కార్యకర్తలందరూ తమ సత్తా చాటుతూ తెలుగుదేశాన్ని, అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడేలా పాటుబడినట్లుగా, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మన సత్తాను సాటి, 2024 లో తెలుగుదేశం పార్టీని బొంద పెడతామన్న వైయస్సార్సీపి పార్టీకి మరొకసారి కార్యకర్తల సత్తాను చూపిస్తూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ఆ పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని ఇందుకు ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరు పుల్లయ్య, కారంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొలినీడి దుర్గా శ్రీనివాసరావు, కారంపూడి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, కారంపూడి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీల సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# మహానాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి మే 28 (మనసులో మాట):**



సత్తెనపల్లి పట్టణం కాకతీయ కల్యాణ మండపం క్లస్టర్ 1 నందు రెండో రోజు వర్చువల్ మహానాడు నందు స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు జయంతి వేడుకలు స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించరు. ఎన్టీఆర్ ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభం అయిన ఆయన ప్రయాణం ఒక మహాశక్తిగా మారిందన్నారు. సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే జోలె పట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజా నాయకుడిగా పేద ప్రజల ఆకలి తీర్చి సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేశారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని నిత్య శ్వాసగా చేసుకొని ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు. ఆయన ప్రతి అడుగు నేటి తరానికి మార్గదర్శకమని హితో పలికారు.
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాతులూరులో అట్టహాసంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





- **ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి**

**నాదెండ్ల మే 28, మనసులోమాట:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఆదేశానుసారము ది. 28.05.2026 తేదిన జరిగిన,నాదెండ్ల మండల క్లస్టర్ 1 మహానాడు వేదిక నుండి ర్యాలీగా వెళ్లి,శ్రీ నందమూరి తారక రామారావు, జయంతి రోజు సందర్భంగా ఉదయం 10 30గంటల కు మహానాడు వేదిక వద్ద నుండి మన గ్రామంలోని ఎన్టీఆర్ సెంటర్ వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహం కు, పూలమాలవేసి తదుపరి జెండాను ఎగరవేసి, నివాళ్ళు అర్పించిన మాజీ మంత్రి వర్యులు,చిలకలూరిపేట నియోజకవర్గం ఎమ్,యల్,ఎ, మన ప్రియతమ నేత మాన్యశ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ,మరియు మండల ము లోని క్లస్టర్ 1 గ్రామాల తెదేపా నాయకులు కార్యకర్తలు,తరువాత మహానాడు వేదిక వద్దకు వెళ్లి మహానాడు కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేసి, మహానాడు లో కార్యకర్తల తో కలిసి మహానాడు ను విక్షించిన ప్రత్తిపాటి ఈ కార్యక్రమం లో నాదెండ్ల క్లస్టర్ 1 గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## తెలుగువారి ఆత్మ గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

- **అధికారికంగా ఎన్టీఆర్ జయంతి**
- **ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజాబాబు...**
- **ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి**



**ఒంగోలు మే 28 (మనసులో-మాట):**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్ లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బి.ఎన్.విజయకుమార్ లతో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు విలేకరులతో మాట్లాడుతూ, తెలుగుజాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిన ఎన్.టి.రామారావు జయంతి వేడుకులను అధికారికంగా జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, నటనలో తన విశ్వరూపం చూపిన అన్న ఎన్టీర్ రాజకీయాలలోనూ తనదైన ముద్ర వేశారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పాలిట పెన్నిధిగా నిలిచారన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్ పయనిస్తున్నారన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటునట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు యుగపురుషుడు, సినీ రంగంలో రారాజుగా వెలుగొందిన వ్యక్తి, వారు రాజకీయాల్లో వచ్చిన తరువాత ఆనాటి పరిస్థితుల్లో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు సమాన హక్కు కల్పించడం, పక్కా గృహల నిర్మాణాలు వంటి ఎన్నో పథకాలు ఈ రోజుకు అమలు జరుగుచున్నాయన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

